# తొలివార్త
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
www.tolivaartha.com
www.epaper.tolivaartha.com






ప్రచురణ : రంగారెడ్డి  ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్  సంపుటి : 02  సంచిక : 173  గురువారం 29 - 10 - 2026  వెల : 4/-  పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial


## తెలంగాణలో ‘ఏఐ సాక్షమ్’

- ప్రభుత్వ సేవల్లో ఏఐ కార్యక్రమం ప్రారంభం
- పారదర్శకం చేసే లక్ష్యంతో ప్రభుత్వం ‘ఏఐ సాక్షమ్’ కార్యక్రమానికి శ్రీకారం
- ‘ఏఐ సాక్షమ్’ కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లు భట్టి విక్రమార్క
- రైతులు, పింఛనుదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి మారాలన్న డిప్యూటీ సీఎం
- ప్రజల డేటా భద్రతకే అత్యధిక ప్రాధాన్యమని వెల్లడి




**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 28 :**

తెలంగాణలో ప్రభుత్వ సేవలను మరింత వేగవంతం, పారదర్శకం చేసే లక్ష్యంతో ప్రభుత్వం ‘ఏఐ సాక్షమ్’ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచేందుకు ఉద్దేశించిన ఈ కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్‌లో ప్రారంభించారు. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం యొక్క ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో జరిగిన ఈ కార్యక్రమంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల - మిగతా 2 లో

## తెలంగాణ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తోంది



- కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్ రావు ధ్వజం
- మూసీ ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా బీఆర్ఎస్ నేతలను దిగ్బంధించారన్న హరీశ్
- కరవుతో అల్లాడుతున్న రైతులను ఆదుకోవడం చేతకాని ప్రభుత్వమని విమర్శ
- ప్రతిపక్షాల గొంతును ఎంతకాలం అణచివేస్తారని ప్రశ్న

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 28 :**

మూసీ నది ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణకు హాజరుకాకుండా బీఆర్ఎస్ నేతలను గృహనిర్బంధం చేశారని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. - మిగతా 2 లో




## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

- కీలక శాఖలకు కొత్త అధికారులు
- కీలక శాఖలకు కొత్త అధికారులను నియమించిన ప్రభుత్వం
- పంచాయతీరాజ్ శాఖకు నవీన్ మిట్టల్
- జీహెచ్ఎంసీ బాధ్యతలు సర్ఫరాజ్ అహ్మద్‌కు

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 28 :**

తెలంగాణ ప్రభుత్వంలో పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. కీలక శాఖలకు నూతన అధికారులను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. - మిగతా 2 లో

## తుపాను వేళ ఏపీకి అండగా తెలంగాణ ప్రభుత్వం

- ఉత్తరాంధ్రను అతలాకుతలం చేసిన అర్నబ్ తుపాను
- విపత్తులో ఏపీకి సాయం చేసేందుకు ముందుకొచ్చిన తెలంగాణ ప్రభుత్వం
- ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ఫోన్ చేసిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి
- విద్యుత్ పునరుద్ధరణ పనులకు సిబ్బంది, సామగ్రి పంపుతామని హామీ
- తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి గొట్టిపాటి
- సహాయక చర్యల కోసం 6,000 మంది సిబ్బందిని మోహరించిన ఏపీ ప్రభుత్వం

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 28 :**

అర్నబ్ తుపాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు సహాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకొచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ఏపీలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు, - మిగతా 2 లో



### బ్యాలెట్‌తో ఎన్నికలు జరిగినా
## ఓటమి తప్పలేదుగా



- మోనోకిల్ ఎమోజీతో కాంగ్రెస్‌పై మోదీ సెటైర్
- నాలుగు రాష్ట్రాల్లో 28 ఎమ్మెల్సీ స్థానాలకు ఉపఎన్నికలు
- 12 స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్
- కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కని వైనం
- ఎన్నికలు బ్యాలెట్ పత్రాలతో జరిగాయని గుర్తుచేసిన ప్రధాని మోదీ

**తొలివార్త, ఢిల్లీ, అక్టోబర్ 28 :**

నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క స్థానాన్నీ గెలుచుకోలేకపోయింది. ఈ ఫలితాలపై ప్రధాని నరేంద్ర మోదీ వ్యంగ్యంగా స్పందించారు. బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరిగాయని గుర్తుచేస్తూ, కాంగ్రెస్ ఎన్ని స్థానాలు గెలిచిందో ఊహించాలంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు. దీనికి ‘మోనోకిల్’ ఎమోజీని జతచేశారు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, కర్ణాటక - మిగతా 2 లో

## తుపాను పరిస్థితిపై సీఎం చంద్రబాబు సమీక్ష



- సెక్రటేరియట్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- అర్నబ్ తుపాను పరిస్థితిపై ఆర్టీజీఎస్‌లో సమీక్ష
- కూలిన చెట్లను వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశం
- రవాణా వ్యవస్థను తక్షణం పునరుద్ధరించాలని సూచన
- మనమిత్ర యాప్ ద్వారా ఫిర్యాదుల త్వరితగతిన పరిష్కారం

**తొలివార్త, అమరావతి, అక్టోబర్ 28 :**

ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయానికి చేరుకుని, ‘అర్నబ్’ తుపాన్ ప్రభావిత జిల్లాల్లోని పరిస్థితిపై ఉన్నతస్థాయి సమీక్ష చేపట్టారు. ‘రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ’ (ఆర్టీజీఎస్) కేంద్రం నుంచి సీసీ కెమెరాల ద్వారా క్షేత్రస్థాయి పరిస్థితులను ఆయన నేరుగా పరిశీలించారు. తుపాను గమనం, ప్రస్తుత పరిస్థితి, క్షేత్రస్థాయిలో - మిగతా 2 లో

### స్పెయిన్‌లో ఘోర రైలు ప్రమాదం..
## రెండు హైస్పీడ్ రైళ్లు ఢీ



**తొలివార్త, ఢిల్లీ, అక్టోబర్ 28 :**

స్పెయిన్ టోలెడో ప్రావిన్స్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. రెండు - మిగతా 2 లో

- ప్రమాదంలో 64 మంది మృతి
- టోలెడో ప్రావిన్స్‌లోని ఉర్దా స్టేషన్ సమీపంలో ఈ ఘటన
- ప్రమాద సమయంలో రైళ్లలో 544 మంది ప్రయాణికులు
- మాడ్రిడ్–అండలూసియా మార్గంలో రైళ్ల రాకపోకలు పూర్తిగా నిలిపివేత
- సహాయక చర్యలు కొనసాగుతున్నాయి

### శిక్షణ కోసం భారత్ వైపు
## జపాన్ చూపు



2 లో..

### ఆంధ్రప్రదేశ్ తీరాన్ని
# వణికించిన అర్నబ్

- నవంబర్ 3 వరకు వర్షాలు
- అర్నబ్ తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్ తీరాన్ని వణికించింది
- తీరప్రాంతాల్లో అలల ఉద్ధృతి మీటరు వరకు ఎగసిపడుతున్నాయన్నారు
- గంటకు 125 నుంచి 135 కిలోమీటర్ల వేగంతో గరిష్ఠంగా 150 కిలోమీటర్ల వేగంతో భీకర ఈదురుగాలులు
- నవంబర్ 3 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- కోస్తాంధ్ర, యానాంలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం
- పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న సీఎం చంద్రబాబు



**తొలివార్త, అమరావతి, అక్టోబర్ 28 :**

అర్నబ్ తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్ తీరాన్ని వణికించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కదిలిన ఈ తీవ్ర తుపాను తీరం దాటే సమయంలో గంటకు 125 నుంచి 135 కిలోమీటర్ల వేగంతో గరిష్ఠంగా 150 కిలోమీటర్ల వేగంతో భీకర ఈదురుగాలులు వీచాయి. 48 గంటల్లో తుపాను బలహీనపడనుందని ఐఎండీ శాస్త్రవేత్తలు అంచనా వేశారు. కోస్తాంధ్ర–యానాం ప్రాంతాలలో ఈనెల 30 నుంచి నవంబర్ 3 వరకు, తెలంగాణలో ఈనెల 29 నుంచి నవంబర్ 3 వరకు, రాయలసీమ, తమిళనాడు, పుదుచ్చేరి, - మిగతా 2 లో

### ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ
## ఎన్నికలు వాయిదా

- కొత్త తేదీలు ప్రకటన
- పోలింగ్, ఓట్ల లెక్కింపు తేదీలలో మార్పులు
- రాష్ట్రంలో జరగనున్న జిల్లా, మండల పరిషత్ ఎన్నికల తేదీల్లో మార్పులు చోటుచేసుకున్నాయి
- నవంబర్ 5న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ నవంబర్ 7న కౌంటింగ్ నిర్వహించనున్నారు



**తొలివార్త, అమరావతి, అక్టోబర్ 28 :**

రాష్ట్రంలో జిల్లా, మండల పరిషత్ ఎన్నికల పోలింగ్‌ను రీషెడ్యూల్ చేశారు. ఈ మేరకు కొత్త తేదీలను ప్రకటించారు. నవంబర్ 3న జరగాల్సిన పోలింగ్‌ను నవంబర్ 5కు, నవంబర్ 5న జరగాల్సిన కౌంటింగ్‌ను నవంబర్ 7కు రీషెడ్యూల్ చేస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఓ ప్రకటన విడుదల చేశారు. మరోవైపు పట్టణ స్థానిక - మిగతా 2 లో

తొలివార్త
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
www.tolivaartha.com
తెలుగు దిన పత్రిక
www.epaper.tolivaartha.com
గురువారం 29 - 10 - 2026

# సంపాదకీయం

## యువకెరటం జయకేతనం!

శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ తర్వాత మరో దేశమైన సెర్బియాలో సైతం యువతరం తడాఖా చూపింది. ఆగ్నేయ యూరోప్‌లో డాన్యూబ్, సావా నదుల సంగమస్థలమైన దాని రాజధాని నగరం బెల్‌గ్రేడ్ సోమవారం లక్షలమంది జనంతో ఉప్పొంగిపోయింది. ఒక నాయకుడంటూ లేకుండా, నిర్దిష్టమైన విధివిధానాలు రూపొందించుకోకుండా విద్యార్థులు ఏకమై నెలకొల్పిన స్టూడెంట్ లిస్ట్ పార్టీ 53.3 శాతం ఓట్లతో, 140 స్థానాల్లో జయభేరి మోగించటం ఆ విజయోత్సవానికి కారణం. 250 స్థానాలున్న పార్లమెంటుకు పన్నెండేళ్ల క్రితం అధికారంలోకొచ్చిన ప్రస్తుత అధ్యక్షుడు అలెగ్జాండర్ వూచిచ్ ఆ పక్కనున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఆదర్శంగా తీసుకుని రెండుసార్లు అధ్యక్షుడిగా పనిచేసి, మూడోసారికి కుదరదు గనుక ప్రధానిగా తిరిగొద్దామని ఎత్తుగడ వేశారు. కానీ తన పొరుగునున్న హంగేరీ అధ్యక్షుడు విక్టర్ ఒర్బాన్‌కు ఏమైందో గమనించుకోలేదు. తన మాదిరే ఎన్నికల సంఘం మొదలుకొని న్యాయవ్యవస్థ, మీడియా, పారిశ్రామికరంగం వరకూ అన్నిటినీ అధీనంలోకి తెచ్చుకుని తిరుగులేని అధికారం చలాయించిన ఒర్బాన్ పదహారేళ్ల అనంతరం మొన్న మే నెలలో పదవీచ్యుతుడయ్యారు. దాన్నుంచి వూచిచ్ ఏమీ నేర్చుకోలేదు సరిగదా... అవినీతి భూతాన్ని అదుపు చేద్దామన్న స్పృహ కూడా కొరవడింది.శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ దేశాల్లో యువతరం హింసామార్గానికి మళ్లింది. అధికార సౌధాలపై దాడులకు దిగింది. పాలకుల్ని తరిమికొట్టింది. కానీ సెర్బియా యువతరం ఇందుకు భిన్నం. ప్రభుత్వం ఎంత రెచ్చగొట్టినా శాంతియుత మార్గాన్ని వీడలేదు. అందుకే రెండేళ్లనుంచి ఉద్యమం నిలకడగా సాగింది. దాన్ని అణిచేయటానికి వూచిచ్ చేయని ప్రయత్నమంటూ లేదు. తుపాకుల ప్రయోగం మినహా చేయాల్సిందంతా చేశారు. రాత్రి వేళల్లో అరెస్టులు, లాఠీచార్జిలు, పెప్పర్ స్ప్రే ప్రయోగాలు, ఉద్యమవేదికల్ని హఠాత్తుగా నిషేధిత ప్రాంతాలుగా ప్రకటించటం వగైరాలన్నీ ఉపయోగించారు. మాఫియా ముఠాలను రంగంలోకి దించారు. చురుగ్గా పనిచేసే నేతల్ని బెదిరించటం, దౌర్జన్యానికి దిగటం, ప్రధాన నగరాల్లో ప్రభుత్వ భవనాల దరిదాపుల్లోకొచ్చే యువకుల్ని బెదర గొట్టడం, ఇళ్లకు వెళ్లి చంపేస్తామని బెదిరించటం ఈ ముఠాల పని. ఉద్యమ నేతలను విదేశీ శక్తుల కిరాయిమనుషులుగా అనుకూల మీడియా సాగించిన ప్రచారం... ఉద్యమ కారుల బంధుమిత్ర గణం ద్వారా జనానికి చేరే సమాచారం ముందు వీగిపోయింది. విద్యార్థులు స్టూడెంట్ లిస్ట్ నేతలుగా వెలిగిపోవాలనుకోలేదు. నిజానికి 250 మంది జాబితాలో ఒక్క విద్యార్థి కూడా లేదు. రైతుల్ని, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లను, నటుల్ని, ఒపేరా గాయకుల్ని, క్రీడాకారుల్ని, వైద్యరంగ నిపుణుల్ని అభ్యర్థులుగా ఎంపిక చేసు కున్నారు. సంప్రదాయ పద్ధతుల్లో పార్టీ నెలకొల్పాలా వద్దా అని ఊగిసలాడినా చివరకు వివిధ నగరాలు, పట్టణాల్లోని కూడళ్లలో తరచు చర్చావేదికలు నిర్వహిస్తూ వచ్చారు. అక్కడే విధానాలు ఖరారయ్యేవి. ఆ విధానాలే ఇప్పుడు విజయాన్నిచ్చాయి. అయితే వూచిచ్ ఇంత త్వరగా పదవినుంచి తప్పుకుంటారని వారనుకోలేదు. బహుశా ఇదే బెల్‌గ్రేడ్‌లో 1903లో తన పేరేగల రాజుపై సైన్యం తిరుగుబాటుచేసి ఆయన్ని కిటికీ నుంచి విసిరేయడం గుర్తొచ్చి ఉండాలి. సైన్యం బలంతో అధికారానికి అంటిపెట్టుకుంటే కష్టాలు చవిచూడాల్సి వస్తుందని వూచిచ్ సరిగానే అంచనా వేసుకున్నారు.ఇంతకూ ఓడింది బ్రెజిల్‌లో మాదిరే మితవాద, జాతీయవాద పక్షమైనా... నెగ్గిందెవరో చెప్పటం అంత సులభం కాదు. వారు ఉదారవాదులనీ, అమెరికా డీప్ స్టేట్ ఏజెంట్లనీ వూచిచ్ ప్రచారం చేశారు. అటు ట్రంప్‌కు సైతం అలాంటి ఆశ ఉంది. బెల్‌గ్రేడ్‌లో ట్రంప్ టవర్‌కు వూచిచ్ అనుమతించకపోవడం ఆయనకు ఆగ్రహం కలిగించింది. కానీ స్టూడెంట్ లిస్ట్ అంత తేలిగ్గా అమెరికాను అక్కున చేర్చుకునే రకం కాదు. వారు మౌలికంగా ప్రజాస్వామికవాదులు. జాతీయవాదం తమలో ఏం తక్కువలేదని ఉద్యమ సందర్భంలో చాటారు. యూరోప్ యూనియన్(ఈయూ)లో చేరతామంటూనే సెర్బియా రష్యా వైపు మొగ్గడం ఆ సంస్థకు నచ్చలేదు. స్టూడెంట్ లిస్ట్ పార్టీకి ఈయూపై ఆసక్తే లేదు. మొత్తానికి నిలకడగా, సూత్రబద్ధంగా పోరాడి సాధించిన విజయం పాలనలో ఎన్నెన్ని మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి.

## ఆంధ్రప్రదేశ్ తీరాన్ని వణికించిన అర్నబ్

**మొదటిపేజీ తరువాయి -** కారైకాల్‌లలో నేటి నుంచి నవంబర్ 3 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అనకాపల్లి, విశాఖపట్నం, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కృష్ణ, బాపట్ల జిల్లాల్లో గంటకు 110-120 కిలోమీటర్ల వేగంతో గరిష్టంగా 130 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తున్నాయి. సాయంత్రానికి 70నుంచి 80 కిలోమీటర్ల వేగానికి తగ్గి, రాత్రికి 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో శీతల గాలులుగా మారుతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతాల్లో అలల ఉద్ధృతి మీటరు వరకు ఎగసిపడుతున్నాయన్నారు. ఇదిలా ఉండగా అర్నబ్ తుపాను ఉభయగోదావరి జిల్లాలతో పాటు, ఉత్తరాంధ్రలో బీభత్సం సృష్టించింది. ఈదురుగాలుల తీవ్రతకు పలు చోట్ల చెట్లు, విద్యుత్తు స్తంభాలు కూలిన ఘటనల్లో ఆరుగురు మృతి చెందారు. విశాఖ పాత గోశాల సమీపంలో విద్యుత్తు స్తంభం కూలి మహిళ మృతి చెందగా, విశాఖ బాలాజీనగర్‌లో విద్యుత్ స్తంభం కూలి కె.మాధవి దుర్మరణం చెందారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో రెండు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు.భీమవరంలోని చర్చి వద్ద చెట్టు విరిగిపడి చొక్కా కిషోర్ (45) మృతి చెందగా, బొండాడవారివీధిలో విద్యుత్తు స్తంభం విరిగిపడి రాంబాబు (34) మృతి చెందారు. ఈదురుగాలుల ధాటికి భీమవరంలో దుకాణాలు, ఇళ్లు ధ్వంసమయ్యాయి. కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలంలోని ప్రకాష్‌పురంలో వృద్ధురాలు మృతి చెందారు. అదే జిల్లాలో ఈదురుగాలులు, వర్షానికి గుడిసె కూలి కొల్లు వెంకాయమ్మ దుర్మరణం చెందారు. అనకాపల్లి జిల్లా ఎలమంచిలిలో ఈదురుగాలులకు విద్యుత్తు తీగలు తెగి రోడ్డుపై పడ్డాయి. ఉదయాన్నే ప్రమాదవశాత్తూ ఇంటి ముందు ఉన్న విద్యుత్తు తీగలు తగిలి మహిళ మృతి చెందారు.

## తుపాను పరిస్థితిపై సీఎం చంద్రబాబు సమీక్ష

**మొదటిపేజీ తరువాయి -** తీసుకుంటున్న చర్యల గురించి ఆర్టీజీఎస్ అధికారులు ముఖ్యమంత్రికి సమగ్రంగా వివరించారు. తుపాను కారణంగా పలుచోట్ల చెట్లు కూలిపోయిన నేపథ్యంలో ఎక్కడైనా ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయా అని సీఎం ఆరా తీశారు. జాతీయ రహదారులతో పాటు ఇతర మార్గాల్లో విరిగిపడిన చెట్లను తక్షణమే తొలగించి, రవాణా వ్యవస్థను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు.తుపాను హెచ్చరికలు వచ్చినప్పటి నుంచి ఆర్టీజీఎస్ ద్వారా నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ ముఖ్యమంత్రికి తెలిపారు. అదేవిధంగా ప్రజల నుంచి 'మనమిత్ర' యాప్ ద్వారా వస్తున్న ఫిర్యాదులను సంబంధిత అధికారులకు చేరవేసి, సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నట్లు అధికారులు వివరించారు. ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండి, సహాయక చర్యలను వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## బ్యాలెట్‌తో ఎన్నికలు జరిగినా ఓటమి తప్పలేదుగా

**మొదటిపేజీ తరువాయి -** రాష్ట్రాల్లో మొత్తం 28 ఎమ్మెల్సీ స్థానాలకు ఉపఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ 12 స్థానాల్లో పోటీ చేసింది. గతంలో ఆ పార్టీ గెలిచిన నాలుగు స్థానాలు కూడా ఈ ఎన్నికల్లో ఉన్నాయి. అయినా ఈసారి ఒక్క చోటా విజయం సాధించలేకపోయింది. కర్ణాటకలో అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్‌కు సీటు దక్కకపోవడం గట్టి ఎదురుదెబ్బగా మారింది. ఈ ఫలితాలను ప్రస్తావిస్తూ మోదీ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఓటింగ్ యంత్రాల్లో అక్రమాలు జరుగుతున్నాయంటూ కాంగ్రెస్ గతంలో ఆరోపణలు చేసింది. బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు నిర్వహించాలని కూడా కోరింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నికలు బ్యాలెట్ పత్రాలతోనే జరిగాయని మోదీ గుర్తుచేశారు. అయినా కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా రాలేదంటూ పరోక్షంగా ఎద్దేవా చేశారు.

## తెలంగాణలో 'ఏఐ సాక్షమ్'




**మొదటిపేజీ తరువాయి -** వేగం పెంచి, ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రైతులు, పింఛనుదారులు వంటి వారు పదేపదే ఆఫీసుల చుట్టూ తిరిగే దుస్థితికి చరమగీతం పాడాలన్నారు. ప్రభుత్వ నిధుల వినియోగం, సంక్షేమ పథకాలు అర్హులకు చేరుతున్నాయా లేదా అనే విశ్లేషణ, విద్యుత్ డిమాండ్ అంచనా వంటి పనులకు ఏఐ ఎంతగానో తోడ్పడుతుందని వివరించారు.అదే సమయంలో ఏఐ వినియోగంలో పలు జాగ్రత్తలు తప్పనిసరి అని భట్టి నొక్కిచెప్పారు. ఏఐ అందించిన సమాచారాన్ని అధికారులు కచ్చితంగా ధ్రువీకరించుకోవాలని సూచించారు. ప్రజల వ్యక్తిగత డేటా భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తామని, ఏఐ నిర్ణయాలపై మానవ పర్యవేక్షణ తప్పనిసరి అని స్పష్టం చేశారు. చిన్నస్థాయి ప్రయోగాలు విజయవంతమైన తర్వాతే ఏఐ వ్యవస్థలను విస్తరించాలని, ఏవైనా లోపాలు జరిగితే బాధ్యత ఎవరిదనే దానిపై స్పష్టత ఉండాలని అన్నారు. ప్రజలకు అందే వేగవంతమైన, పారదర్శక సేవలే ఏఐ విజయానికి గీటురాయి అవుతాయని ఆయన పేర్కొన్నారు.

# ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వాయిదా

**మొదటిపేజీ తరువాయి -** సంస్థల ఎన్నికల పోలింగ్, ఓట్ల లెక్కింపు తేదీల్లో ఎలాంటి మార్పులు లేవని స్పష్టం చేశారు. యథావిధిగా నవంబర్ 1న పోలింగ్, నవంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుగుతుందని పేర్కొన్నారు.అయితే ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 3న పరిషత్ పోలింగ్ జరగాల్సి ఉంది. అయితే అదే రోజున పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఒకే రోజున పట్టణ స్థానిక సంస్థల కౌంటింగ్, గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ పోలింగ్ రెండూ ఏకకాలంలో నిర్వహిస్తే క్షేత్రస్థాయిలో తీవ్రమైన ఇబ్బందులు తలెత్తుతాయని ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులు లోతుగా విశ్లేషించారు. అంతేకాక జిల్లాల్లో తగినంత మంది పోలీస్ బలగాలు, మైక్రో అబ్జర్వర్లు, పోలింగ్ సిబ్బందిని రెండు వేర్వేరు భారీ కార్యక్రమాలకు ఒకే సమయంలో కేటాయించడం కష్టసాధ్యమని గుర్తించారు.ఈ క్రమంలోనే ఎన్నికల నిర్వహణపరంగా తలెత్తే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పరిషత్ ఎన్నికల పోలింగ్, ఓట్ల లెక్కింపు తేదీలు వాయిదా వేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) భావించింది. ఈ మేరకు పరిపాలన పరమైన ఇబ్బందులు, భద్రతా సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని తేదీల్లో సవరణ చేస్తున్నట్లు ప్రకటించింది. ఎక్కడా ఎలాంటి లోపాలకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.జిల్లా, మండల పరిషత్‌లకు సవరించిన తేదీ ప్రకారం నవంబర్ 5న ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఒకవేళ రీపోలింగ్ అవసరమైతే నవంబర్ 6న ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తారు. ఓట్ల లెక్కింపు నవంబర్ 7న ఉండనుంది. మరోవైపు శాంతిభద్రతల పరిరక్షణ, మావోయిస్టు ప్రభావిత, సమస్యాత్మక ఏజెన్సీ ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్ల దృష్ట్యా కొన్ని ప్రత్యేక ప్రాంతాల్లో మాత్రం పోలింగ్ సమయాన్ని కుదించారు. ఈ ప్రాంతాల్లో చీకటి పడేలోపు పోలింగ్ సిబ్బంది, సామగ్రి సురక్షిత ప్రాంతాలకు చేరేలా నిర్ణీత సమయం కంటే ముందే, అంటే సాయంత్రం మూడు గంటలకే పోలింగ్ ముగియనుంది.ఇందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని 10 మండలాల పరిధిలో 44 అత్యంత సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలు, పోలవరం జిల్లాలోని ఏడు మండలాల పరిధిలోని 44 సున్నితమైన పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించింది. ఈ రెండు జిల్లాల పరిధిలోని 88 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్, రీ-పోలింగ్ ప్రక్రియలు సాయంత్రం మూడు గంటలకే ముగియనుంది. ఈ ప్రాంతాల ఓటర్లు ఈ విషయాన్ని గమనించి, ఎలాంటి గందరగోళానికి గురికాకుండా నిర్ణీత సమయలోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ అమూల్యమైన ఓటు హక్కును వృథా కాకుండా వినియోగించుకోవాలని కోరింది.ఎన్నికల తేదీల్లో తలెత్తిన ఈ సవరణలను అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఓటర్లు గమనించి, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి కట్టుబడి సహకరించాలని ఎస్ఈసీ విజ్ఞప్తి చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి పరిఢవిల్లేలా, ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును ఉపయోగించుకునేందుకు వీలుగా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారని పేర్కొంది.

# స్పెయిన్‌లో ఘోర రైలు ప్రమాదం.. రెండు హైస్పీడ్ రైళ్లు ఢీ

**మొదటిపేజీ తరువాయి -** హైస్పీడ్ రైళ్లు ఢీకొన్న ఘటనలో 64 మంది మృతిచెందారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. మూడు బోగీలు పట్టాలు తప్పగా, రెండు బోగీలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారుఈ ఘటనపై స్పెయిన్ ప్రధానమంత్రి స్పందించారు.స్పెయిన్ రైల్వే నిర్వహణ సంస్థ ఏడీఐఎఫ్ తెలిపిన వివరాల ప్రకారం, దేశంలోని మధ్య ప్రాంతమైన టొలెడో ప్రావిన్స్‌లో ఈ ప్రమాదం జరిగింది. బుధవారం మాడ్రిడ్ నుంచి నైరుతి ప్రాంతంలోని సెవిల్లెకు వెళ్తున్న రెండు హైస్పీడ్ రైళ్లు ఒకే దిశలో ప్రయాణిస్తున్నాయి. వీటిలో ఒక రైలు ఆగి ఉండగా, వెనుక నుంచి వచ్చిన మరో రైలు దాని వెనుక భాగాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో రెండు బోగీలు పట్టాలు తప్పాయి. ఢీకొన్న తీవ్రతకు ఓ బోగీ పూర్తిగా ధ్వంసమై, దాని విడిభాగాలు సమీపంలోని వాలులో చెల్లాచెదురుగా పడిపోయాయి. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. రెండు రైళ్లలో కలిపి 500 మందికిపైగా ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. మూడు బోగీలు చెల్లాచెదురుగా పడి ఉన్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ప్రమాద తీవ్రత దృష్ట్యా మూడు హెలికాప్టర్లు, రెండు మొబైల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లను ఘటనా స్థలినికి పంపినట్లు ఓ అధికారి వెల్లడించారు. క్షతగాత్రులకు చికిత్స అందించేందుకు స్పోర్ట్స్ పెవిలియన్‌ను సిద్ధం చేశామని ఉర్దా మేయర్ తెలిపారు.ఈ ప్రమాదంతో మాడ్రిడ్ -అండలూసియా మధ్య రైళ్ల రాకపోకలను అధికారులు నిలిపివేశారు. ప్రయాణికులకు అవసరమైన సహాయం అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఐఆర్‌వో సంస్థ కూడా తన భద్రతా ప్రోటోకాల్‌లను అమల్లోకి తెచ్చి, అధికారులతో కలిసి పనిచేస్తున్నట్లు వెల్లడించింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గురైన రైళ్లలో ఒకటి ప్రభుత్వ రంగ సంస్థ రెన్ఫేకు చెందినది కాగా, మరొకటి ప్రైవేటు సంస్థ ఐఆర్‌వోకు చెందినది. రెన్ఫే రైలులో 397 మంది, ఐఆర్‌వో రైలులో 147 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.స్పెయిన్ ఆరోగ్యశాఖ మంత్రి మోనికా గార్సియా తెలిపిన వివరాల ప్రకారం, అత్యంత తీవ్రంగా దెబ్బతిన్న రెండు బోగీల్లో చిక్కుకున్న వారిని బయటకు తీసుకురావడంపై సహాయక బృందాలు దృష్టి సారించాయి. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఢీకొన్న వేగం, తీవ్రతను బట్టి చూస్తే ఇది పెను విషాదంగా మారే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, అత్యవసర సేవల బృందాలతో పాటు సైనిక అత్యవసర విభాగాన్ని కూడా ప్రమాద స్థలానికి పంపించారు. క్షతగాత్రులకు చికిత్స అందించేందుకు ఉర్దా పట్టణంలోని క్రీడా ప్రాంగణాన్ని సిద్ధం చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు.ఈ ఘటనపై స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై దృష్టి సారించేందుకు తన అధికారిక కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. బాధితులకు సహాయం అందించేందుకు అత్యవసర సిబ్బంది సంఘటనా స్థలంలో పనిచేస్తున్నారని తెలిపారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. కాస్టిల్లా-లా మాంచా ప్రాంత అధ్యక్షుడు ఎమిలియానో గార్సియా-పేజ్ కూడా ప్రమాద స్థలానికి బయలుదేరినట్లు వెల్లడించారు.స్పెయిన్‌లో ఈ ఏడాది జరిగిన రెండో పెద్ద రైలు ప్రమాదం ఇది. జనవరిలో దక్షిణ స్పెయిన్‌లో రైలు పట్టాలు తప్పి ఎదురుగా వస్తున్న మరో రైలును ఢీకొన్న ఘటనలో 45 మంది ప్రాణాలు కోల్పోయారు. 2013లో జరిగిన రైలు ప్రమాదంలో 80 మంది మృతి చెందగా, ఆ తర్వాత దేశంలో అత్యంత ప్రాణాంతకమైన రైలు ప్రమాదాల్లో జనవరి ఘటన ఒకటిగా నిలిచింది. తాజా ప్రమాదంతో స్పెయిన్ హైస్పీడ్ రైలు వ్యవస్థ భద్రతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## తుపాను వేళ ఏపీకి అండగా తెలంగాణ ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి -** ముఖ్యంగా విద్యుత్ పునరుద్ధరణ పనులకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం ఆంధ్రప్రదేశ్ ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో ఫోన్‌లో మాట్లాడారు.తుపాను తీవ్రత, ఏపీలో జరిగిన నష్టం గురించి భట్టి విక్రమార్క ఆరా తీశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో నష్టాన్ని తగ్గించడానికి, వీలైనంత త్వరగా పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకురావడానికి చేపడుతున్న చర్యలను మంత్రి గొట్టిపాటి ఆయనకు వివరించారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, ప్రజల భద్రత కోసం తీసుకుంటున్న ప్రత్యేక చర్యల గురించి తెలిపారు.ఈ కష్టకాలంలో ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. విద్యుత్ పునరుద్ధరణ పనుల కోసం అవసరమైతే సిబ్బందిని, అవసరమైన సామగ్రిని పంపడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వ హామీతో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు మరింత వేగవంతం అవుతాయని భావిస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం అందించిన సహాయ హస్తానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో అండగా నిలుస్తామన్న భట్టి విక్రమార్కకు, తెలంగాణ ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఈ సహకారం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.అంతకుముందు, తుపాను సహాయక చర్యల కోసం ఏపీ ప్రభుత్వం ఇప్పటికే సుమారు 6,000 మంది అనుభవజ్ఞులైన సిబ్బందిని రంగంలోకి దించినట్లు గొట్టిపాటి తెలిపారు. తుఫాను పునరుద్ధరణ పనుల్లో అనుభవం ఉన్న అధికారులు, ఫీల్డ్ సిబ్బందిని అత్యవసర సేవల కోసం సిద్ధం చేశామన్నారు. విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో డైరెక్టర్ల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఆయన వివరించారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తోంది

**మొదటిపేజీ తరువాయి -** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ తరహా పాలన సాగిస్తూ, ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు.హైదరాబాద్‌లోని వాలంతరిలో మూసీ ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ జరగాల్సి ఉంది. ఈ కార్యక్రమానికి హాజరుకావడానికి సిద్ధమైన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఆమె కుమారుడు కార్తీక్ రెడ్డిలను పోలీసులు శ్రీనగర్ కాలనీలోని వారి నివాసంలో గృహ నిర్బంధం చేశారు. తెల్లవారుజాము నుంచే వారి ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించి, బయటకు రాకుండా అడ్డుకున్నారు.ఈ ఘటనపై హరీశ్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. "కరవుతో రైతులు అల్లాడుతుంటే ఆదుకోవడం చేతకాని ప్రభుత్వం, రూ. 1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన పేరుతో కమిషన్ల కోసం ప్రాజెక్టులు చేపడుతోంది" అని ఆరోపించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ, ప్రతిపక్షాల గొంతును ఎంతకాలం అణచివేస్తారని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన ముసుగులో జరుగుతున్న దోపిడీ యత్నాలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందని, కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కూడా అరెస్టులను ఖండించారు. ఇది అప్రజాస్వామిక చర్య అని, మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు అండగా నిలుస్తున్నందుకే తమను అక్రమంగా నిర్బంధించారని ఆరోపించారు. గృహనిర్బంధంలో ఉన్న బీఆర్ఎస్ నేతలను తక్షణమే విడుదల చేయాలని పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

**మొదటిపేజీ తరువాయి -** ఈ మేరకు పలువురు అధికారులకు కొత్త పోస్టింగులు కేటాయిస్తూ పరిపాలనలో మార్పులు చేపట్టింది.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, సీనియర్ ఐఏఎస్ అధికారి జయేష్ రంజన్‌ను పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్ రాజ్‌కు బాధ్యతలు అప్పగించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల బాధ్యతలను నవీన్ మిట్టల్‌కు కేటాయించారు.ఇక రెవెన్యూ (దేవాదాయ) శాఖకు శైలజ రామయ్యర్‌ను, క్రీడలు మరియు వారసత్వ శాఖకు ఎ. వాణి ప్రసాద్‌ను బదిలీ చేశారు. రాహుల్ బొజ్జాకు గిరిజన సంక్షేమ శాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. రవాణా శాఖ కార్యదర్శిగా కె. ఇలంబర్తి, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శిగా ముషారఫ్ అలీ ఫరూఖీ నియమితులయ్యారు. జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్ల అదనపు బాధ్యతలను సర్ఫరాజ్ అహ్మద్‌కు కేటాయించారు.మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ బాధ్యతలను శ్రుతి ఓఝాకు అప్పగించగా, మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా డాక్టర్ సంగీత సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించనున్నారు. టీజీఎస్పీడీసీఎల్, టీజీరెడ్కో బాధ్యతలను జితేష్ వి. పాటిల్‌కు కేటాయించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ ఉత్తర్వులు జారీ చేశారు.

## శిక్షణ కోసం భారత్ వైపు జపాన్ చూపు

**మొదటిపేజీ తరువాయి -** భారత్, జపాన్ మధ్య రక్షణ సంబంధాలు మరింత బలపడుతున్నాయి. తమ సైన్యానికి అత్యాధునిక క్షిపణుల వినియోగంపై శిక్షణ ఇచ్చేందుకు భారత్‌లోని శిక్షణా కేంద్రాలను వినియోగించుకోవాలని జపాన్ భావిస్తోంది. ఈ మేరకు తమ సిబ్బందిని చర్చల కోసం భారత్‌కు పంపినట్లు జపాన్ గ్రౌండ్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ (జీఎస్‌డీఎఫ్) చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్ మసయోషి అరాయ్ స్వయంగా వెల్లడించారు.సుమారు 1,000 కిలోమీటర్ల పరిధి కలిగిన ఉపరితలం నుంచి నౌకలను ఛేదించే క్షిపణులపై సమర్థవంతమైన శిక్షణ ఇవ్వడం తమకు పెద్ద సవాలుగా మారిందని జనరల్ అరాయ్ తెలిపారు. ఈ నేపథ్యంలో దేశీయంగా, విదేశాల్లో శిక్షణా అవకాశాలను పరిశీలిస్తున్నామని, ఇందులో భాగంగానే భారత్‌తో సంప్రదింపులు జరుపుతున్నామని వివరించారు. కేవలం క్షిపణులే కాకుండా, చిన్న తరహా అటాక్ డ్రోన్ల ప్రయోగానికి గల అవకాశాలపై కూడా చర్చిస్తున్నట్లు ఆయన ధ్రువీకరించారు.సంక్లిష్టంగా మారిన భద్రతా వాతావరణంలో ఇండో-పసిఫిక్‌లో భారత్‌ను జపాన్ ఒక ముఖ్యమైన భాగస్వామిగా చూస్తోందని, రక్షణ సహకారాన్ని మరింత పటిష్ఠం చేసుకోవాలని కోరుకుంటోందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, భారత్‌తో ఉన్న సంబంధాల సున్నితత్వం దృష్ట్యా పూర్తి వివరాలను వెల్లడించలేనని జనరల్ అరాయ్ పేర్కొన్నారు.కాగా, ఈ నెల 6 నుంచి 9 వరకు జపాన్ జీఎస్‌డీఎఫ్ కమాండ్ నుంచి 34 మంది సభ్యుల ప్రతినిధి బృందం భారత్‌లో పర్యటించింది. ఈ బృందం భారత సైన్యం, డీఆర్‌డీవో అధికారులతో సమావేశమైంది. వార్‌డెక్, క్లాస్ వంటి కేంద్రాలను సందర్శించి భారత రక్షణ సామర్థ్యాలు, సైనిక శిక్షణ, ఆధునిక సాంకేతికత గురించి తెలుసుకున్నారు. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య వృత్తిపరమైన సైనిక సంబంధాలను మరింతగా పెంచేందుకు దోహదపడింది.

# ఒడిశా, తమిళనాడులో అర్నబ్ బీభత్సం



బంగాళాఖాతంలో ఏర్పడిన అర్నబ్ తుపాను బీభత్సం సృష్టించింది. ఆంధ్రప్రదేశ్?తో పాటు ఒడిశా, తమిళనాడులో జనజీవనాన్ని ప్రభావితం చేసింది. ఈదురు గాలులు, భారీ వర్షాలు కురిశాయి. ఒడిశాలో చెట్లు కూలి రహదారులు మూసుకుపోగా, కొన్ని ప్రాంతాల్లో వంతెన కూలడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. 234 మంది గర్భిణులను సురక్షిత ప్రాంతాలకు తరలించగా, 73 మంది మహిళలకు సురక్షితంగా ప్రసవాలు జరిగాయి. మరోవైపు చెన్నై విమానాశ్రయంలో 12 విమానాలను రద్దు చేయగా, రైళ్ల రాకపోకలపై ఆంక్షలు విధించారు.తుపాను ప్రభావంతో ఒడిశాలోని గజపతి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో పెద్దపెద్ద చెట్లు నేలకూలడంతో రహదారులపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నదులు, వాగుల్లో నీటిమట్టాలు పెరుగుతున్నాయి. ఆర్.ఉదయగిరి బ్లాక్‌లోని కైరథెప్ వాగులో నీటిమట్టం పెరగడంతో కానకట-పురుణపాణి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లాలో సుమారు 30 ప్రాంతాల్లో చెట్లు కూలి రహదారులు మూసుకుపోయినట్లు అధికారులు గుర్తించారు. వీటిలో దాదాపు 25 ప్రాంతాల్లో అగ్నిమాపక సిబ్బంది చెట్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. మిగిలిన ప్రాంతాల్లోనూ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మోహన ప్రాంతంలోని గుండరీగుడా వంతెన కూలిపోవడంతో నదికి అవతలి వైపున ఉన్న నాలుగు గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఇక రాయగడ జిల్లాలో తుపాను ముప్పును దృష్టిలో ఉంచుకుని యంత్రాంగం అప్రమత్తమైంది. రానున్న 15 రోజుల్లో ప్రసవ తేదీ ఉన్న 234 మంది గర్భిణులను సురక్షిత ప్రాంతాల్లోని మాతృగృహాలు, ఆస్పత్రులకు తరలించారు. ఒక్కరోజులోనే 73 మంది మహిళలకు ప్రసవాలు జరిగాయని, తల్లులు, శిశువులు క్షేమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. జిల్లాలోని ముటుకుణి గ్రామం నుంచి సుమారు 46 నుంచి 48 మందిని జయపంగ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఆశ్రయ కేంద్రానికి తరలించారు. వరద ముప్పు పెరిగితే గుణుపూర్ ప్రాంతంలోని మరికొన్ని గ్రామాల ప్రజలను కూడా ఖాళీ చేయించేందుకు ఏర్పాట్లు చేశారు. సహాయక చర్యల కోసం మూడు ఒడ్రాఫ్ బృందాలు, ఒక ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం, 11 అగ్నిమాపక బృందాలను సిద్ధంగా ఉంచారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో రహదారులను శుభ్రం చేసేందుకు జేసీబీ యంత్రాలను అందుబాటులో ఉంచారు.తుపాను ప్రభావం దక్షిణ ఒడిశాలోని గజపతి, గంజాం, రాయగడ, కోరాపుట్, నబరంగ్‌పూర్, మల్కాన్‌గిరి జిల్లాలపై ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఈ ఆరు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు లక్ష మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు రాష్ట్ర రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి సురేశ్ పూజారి వెల్లడించారు. గంజాం, గజపతి, రాయగడ, నబరంగ్‌పూర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.ఇక తుపాను ప్రభావంతో చెన్నై విమానాశ్రయంలో 12 విమానాలను రద్దు చేశారు. విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి నగరాల నుంచి చెన్నైకి వచ్చే ఆరు విమానాలతో పాటు చెన్నై నుంచి ఆయా నగరాలకు వెళ్లాల్సిన మరో ఆరు విమానాలను నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తుపాను కారణంగా పలు రైళ్లను కూడా రద్దు చేయడంతో పాటు మరికొన్ని మార్గాల్లో మార్పులు చేశారు. భువనేశ్వర్-జగదల్‌పూర్ హీరాఖండ్ ఎక్స్‌ప్రెస్‌ను రాయగడ వరకు పరిమితం చేయడంతో పాటు తిరుగు ప్రయాణంలోనూ మార్పులు చేశారు.తుపాను ప్రభావంతో చెన్నైలోని ఎన్నోర్, పట్టినపాక్కం, బెసెంట్ నగర్ తీర ప్రాంతాల్లో సముద్ర అలలు ఎగసిపడ్డాయి. ఎన్నోర్‌లో ఐదు అడుగులకు పైగా ఎత్తులో వచ్చిన అలలు తీర రక్షణ గోడలను దాటి రహదారులపైకి దూసుకొచ్చాయి. ఎన్నోర్ ఎక్స్‌ప్రెస్‌వేపై వాహనాలు అలల తాకిడికి కదిలిపోయాయి. పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజల రాకపోకలను నియంత్రించారు. గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ సిబ్బంది రాత్రంతా ఇసుక, రాళ్లను తొలగించి రహదారులను శుభ్రం చేశారు. నీటిని మోటార్ల సాయంతో బయటకు పంపించారు. ఉదయానికి పరిస్థితి మెరుగుపడటంతో రాకపోకలు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయి. తీర ప్రాంతంలో భవిష్యత్తులో ఇలాంటి నష్టం జరగకుండా అలల ఉద్ధృతిని తగ్గించే రక్షణ నిర్మాణాలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఎన్‌డీఆర్‌ఎఫ్, ఒడ్రాఫ్, అగ్నిమాపక, పోలీసు బృందాలు సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నాయి. గంజాం జిల్లాలో అక్టోబర్ 27 నుంచి 29 వరకు అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించారు. పిల్లలు, గర్భిణులకు అవసరమైన పొడి రేషన్‌ను ఇళ్లకు చేరవేయాలని ఆదేశించారు. ప్రజలు వాతావరణ శాఖ, ప్రత్యేక సహాయ కమిషనర్, జిల్లా యంత్రాంగం విడుదల చేసే అధికారిక సమాచారాన్నే అనుసరించాలని అధికారులు సూచించారు. వరదనీరు ప్రవహించే రహదారులు, దెబ్బతిన్న వంతెనలపై ప్రయాణించవద్దని, అత్యవసర పరిస్థితుల్లో అధికారుల సహాయం తీసుకోవాలని హెచ్చరించారు.

తొలివార్త
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
www.tolivaartha.com
www.epaper.tolivaartha.com
గురువారం 29 - 10 - 2026

## సిఐ సట్ల రాజును మర్యాదపూర్వకంగా

## కలిసి ఘనంగా శాలువులతో సన్మానించిన

**జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి బిక్షమయ్య**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 28 ( తొలివార్త ):** భద్రాచలం పట్టణ కేంద్రంలోని టౌన్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన సట్ల రాజును కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి బిక్షమయ్య,బుధవారం,మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సీఐ సట్ల రాజుకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు,తెలిపారు.గతంలో అశ్వాపురం మండలంలో సిఐ సట్ల రాజు శాంతి భద్రతలపై ప్రజలలో పనిచేసిన సేవలను,గుర్తు చేస్తూ, అదేవిధంగా భద్రాచలం పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో సేవలందించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని, ఉన్నతమైన పదవులు పొందుకోవాలని ఓరుగంటి బిక్షమయ్య ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాగి అరుణాచారి, కిలారు కొండలరావు, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

**జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూగులోత్ కిషోర్ శివరాం నాయక్**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 28 ( తొలివార్త ):** సర్పంచుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్, హైదరాబాదులో బుధవారం, మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ మంత్రికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ,సందర్భంగా,హైదరాబాద్‌లోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకి శాలువాతో ఘనంగా సత్కరించి, పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, ప్రజలకు మరింత సేవ చేసే గొప్ప భాగ్యాన్ని భగవంతుడు వారికి ప్రసాదించాలని సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేత దుగ్గంపూడి కృష్ణారెడ్డి, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## అమ్మ నాన్న అనాథ ఆశ్రమంలో వృద్ధురాలి మృతి

**అనారోగ్యంతో మృతి చెందినట్లు ఆశ్రమ నిర్వాహకుల ఫిర్యాదు**

**కేసు నమోదు చేసిన పోలీసులు**



**చౌటుప్పల్, అక్టోబర్ 28 ( తొలివార్త ):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తాళ్లసింగారం గ్రామానికి చెందిన అమ్మ నాన్న అనాథ ఆశ్రమం ఉపాధ్యక్షుడు సారిపల్లి గణేష్(37)బుధవారం చౌటుప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం,వెంకట రమణమ్మ అనే వృద్ధురాలిని నల్గొండ జిల్లా సంక్షేమ అధికారి రక్షించి,అనంతరం సంరక్షణ నిమిత్తం అమ్మ నాన్న అనాథ ఆశ్రమానికి తరలించారు.గత సంవత్సరం నుంచి ఆమె ఆశ్రమంలోనే ఉంటున్నారు.గత కొన్ని రోజులుగా ఆమె అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా, బుధవారం తెల్లవారుజామున సుమారు 5:30 గంటలకు మృతి చెందారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని చౌటుప్పల్ సిఐ డి.సతీష్ రెడ్డి తెలిపారు.

## శాంతినగర్ లో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

## అమ్మవారి ఒడిబియ్యం,అన్నప్రసాద వితరణ

**భక్తిశ్రద్ధలతో పాల్గొన్న కాలనీవాసులు**






**చౌటుప్పల్, అక్టోబర్ 28 ( తొలివార్త ):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ లో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు శాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి ఒడిబియ్యం వండి భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.దుర్గాదేవి ఒడి బియ్యాన్ని బుధవారం భక్తులకు అన్న ప్రసాదంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి,శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్దగోని రమేష్ గౌడ్,కోశాధికారి సురుగు రమేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బొంగు పండు గౌడ్,కాలనీ పెద్దలు,మహిళా భక్తులు,యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు నమోదు కొరకు

## కొనిజర్ల మండలంలో పోట్ల సుడిగాలి పర్యటన.

**మాజీ రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు కిలారు మాధవ రావు.**



**కొణిజర్ల అక్టోబర్ 28 ( తొలివార్త ):** ఎమ్మెల్సీ ఓటు నమోదు కొరకు కొనిజర్ల మండలంలో పోట్ల శ్రీనివాసరావు సుడిగాలి పర్యటన చేశారు. కొణిజర్ల గ్రామం నుంచి అమ్మపాలెం మల్లుపల్లి రామ్ నరసయ్య నగర్ అన్నవరం తుమ్మలపల్లి బోడియ తండా తనికెళ్ళ రాజ్యా తండా చిన్న గోపతి అనంతరం పెద్దగోపతి బోట్లకుంట గ్రామాలలో తిరుగుతూ గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు సరళని పరిశీలించుకుంటూ గ్రూప్ మీటింగులు పెట్టి వచ్చేనెల నాలుగో తేదీ వరకు గ్రాడిట్స్ ఓట్లు చేర్పింపు పూర్తి కావాలని అందుకు బిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగ యువకులు పార్టీ కార్యకర్తలు స్థానిక ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోట్ల శ్రీనివాసరావు తో పాటు మండల పార్టీ కార్యదర్శి పొట్లపల్లి జిడ్డయ్య, మాజీ రైతు బంధు సమన్వయ సమితి అధ్యక్షులు కిలారు మాధవరావు దొడ్డపల్లిని రామారావు సర్పంచ్ భూక్య నాగేశ్వరరావు ఇజ్జగాని రామారావు నున్న రామకృష్ణ మాజీ సర్పంచులు చెల్లా మోహన్ రావు జడ రాజకుమార్ షేక్ మౌలానా మాజీ ఎంపీటీసీ జట్ల శ్రీను ఆర్ వి వెంకటరత్నం షేక్ ఖాదర్ బాబు రాయల నాగయ్య ముత్యాల నాగేశ్వరరావు చిలుకూరి నాగేంద్రప్రసాద్ కొర్ర కాంతమ్మ భుఖ్య రాందాస్ మాలూత్ భాష కొనిజర్ల మండల సోషల్ మీడియా కన్వీనర్ కొత్తపల్లి వినయ్ మాలోత్ శ్రీకాంత్ వాలోత్ సాయి భూక్య గోపాలస్వామి మలోత్ పవన్ మాలోతు నాగేశ్వరరావు బిక్షం సామినేని భాస్కరరావు బైరు వెంకటేశ్వర్లు కొర్ర నాగులు జరుపుల వెంకన్న కానూరి నాగరాజు దుంపల ప్రకాశం ఇసుకల చిరంజీవి నున్న సత్యనారాయణ కోటపాటి వెంకటేశ్వర్లు బొడ్డు నరసింహారావు సుధాకర్ నాజీర్ బానోత్ వీరన్న తేజవత్ నాగు బానోత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 15న నల్లగొండలో ఆల్ ఇండియా కిసాన్ సభ బహిరంగ సభ- జయప్రదం చేయాలి

**రైతు వ్యతిరేక విధానాలను విరమించుకోవాలి**

**సీపీఎం జిల్లా నేత బూరుగు కృష్ణారెడ్డి డిమాండ్**



**చౌటుప్పల్, అక్టోబర్ 28 ( తొలివార్త ):** చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మహాసభల వాల్ పోస్టర్ ను రిలీజ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. నవంబర్ 15న నల్లగొండలో జరిగే ఆల్ ఇండియా కిసాన్ సభ బహిరంగ సభను జయప్రదం చేయాలని రైతులకు,ప్రజలకు పిలుపునిచ్చారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతే రాజు అని చెబుతూ మరోవైపు రైతుల సంక్షేమానికి విరుద్ధమైన విధానాలను అమలు చేస్తున్నాయని ఆయన విమర్శించారు.గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని, రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, డీఏపీ,యూరియా వంటి ఎరువులను రైతులకు సకాలంలో అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రైతులకు అందాల్సిన పంటల సబ్సిడీలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. రైతులపై భారాలు మోపే విధానాలను, రైతుల ప్రయోజనాలకు విరుద్ధమైన చట్టాలను ప్రభుత్వాలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం,రైతుల హక్కుల సాధన కోసం జరిగే ఆల్ ఇండియా కిసాన్ సభ బహిరంగ సభలో రైతులు,వ్యవసాయ కార్మికులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని బూరుగు కృష్ణారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,మండల కార్యదర్శి వర్గ సభ్యులు చిరిక సంజీవరెడ్డి,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చిరిక అలివేలు,మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్,శాఖ కార్యదర్శి రత్నం శ్రీకాంత్,నేరేడు మహేష్,పార్టీ నాయకులు కడగంచి రాజు,ఎస్.కె.మదర్, బోయ మధు,నందగిరి వెంకటేశం,రోడ్డ యాదయ్య,నక్క లింగస్వామి,సిద్ధగోని శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి జన్మదినం సందర్భంగా బైక్ ర్యాలీ తీసి ఆసుపత్రిలో రోగులకు పండ్లు పాలు బ్రెడ్లు పంపిణీ చేసిన

**ఎమ్మెల్యే ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు**





**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 28 ( తొలివార్త ):** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే,తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో ప్రజలకు మరిన్ని సేవలందించాలని ఆకాంక్షించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి టపాసులు కాల్చి, ఉత్సాహభరిత వాతావరణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.మణుగూరులోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి వరకు సాగిన ఈ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రోగులకు పండ్లు పాలు బ్రెడ్లు పంపిణీ -- త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష,బైక్ ర్యాలీ అనంతరం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను ఆప్యాయంగా పలకరించి, పండ్లు పాలు బ్రెడ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రోగులు ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తమ కుటుంబ సభ్యుల వద్దకు,తిరిగివెళ్లాలని,ఆకాంక్షించారు. ప్రజాప్రతినిధిగా ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించడం సామాజిక బాధ్యతలో భాగమని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో ముడిపెట్టి నిర్వహించడం ద్వారా ప్రజల్లో సేవాభావాన్ని పెంపొందించే ప్రయత్నం చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, జిల్లా జనరల్ సెక్రటరీ పోలమూరి రాజు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు ఆధ్వర్యంలో

**ఘనంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 28 ( తొలివార్త ):** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు పౌర సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుక సందర్భంగా బుధవారం నాడు అశ్వాపురం మండల కేంద్రంలో ఓరుగంటి వీరయ్య భవన్ నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందస్తుగా, మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యాలయంలో ఎదుట బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి అధ్యక్షతన, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియపరచి పార్టీ శ్రేణులకు కేకులు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు, ఓరుగంటి రమేష్ బాబు గాదె కేశవరెడ్డి వారు ఇరువురు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా టైగర్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అంటూ కొనియాడుతూ పేదోడి సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రజానాయకుడు పొంగులేటి శీనన్న చేసిన, సేవలు,చాలా,గొప్పవని,తెలంగాణ రాష్ట్రంలో పేదలకు అండగా నిలుస్తూ అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న మహా గొప్ప నాయకుడు అని వారు అన్నారు.అశ్వాపురం మండలంలోనే మొదటి విడతలో సుమారు 840 పేద కుటుంబాలకు ఇళ్లు ఇచ్చి నీడ కల్పించారన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిండా నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ప్రజాజీవితంలో విరాజిల్లాలని ఆకాంక్షిస్తూ మండల ప్రజల తరపున మండల కాంగ్రెస్ పార్టీ తరపున శుభాకాంక్షలు, మంత్రికి ఓరుగంటి రమేష్ బాబు గాదె కేశవరెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి బిక్షమయ్య, బూర్గంపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ కాకా రాములు, మాజీ ఎంపీపీ పూసా అనిల్ కుమార్, సొసైటీ చైర్మన్, తుక్కాని మధుసూదన్ రెడ్డి, వరలక్ష్మి కన్స్ట్రక్షన్ అధినేత వేములపల్లి రమేష్, ఏఎంసి డైరెక్టర్ తెల్లం వీరభద్రం సర్పంచ్లు మచ్చా నరసింహ రావు ఇర్పా కవిత, తెల్లం నాగమణి కుంజా జాను సబ్కా పిచ్చయ్య, ఉప సర్పంచ్ లు మేకల అంజిబాబు,హర్షా నాయక్, బరాజు సంపత్ , తూమువీరరాఘవులు, ఆవుల రవి, బచ్చు వెంకటరమణ, కందిమల్ల రామిరెడ్డి, కుందూరు శ్రీనివాస రెడ్డి, కొండాబత్తుల ఉపేందర్, సురకంటి గంగారెడ్డి, రామిడి శాంబిరెడ్డి, సురకంటి గంగారెడ్డి, వేముల విజయ్, కమ్మాలపల్లి వెంకన్న, ఎన్నా సంగీతరావు, తెల్లం నాగరాజు, సింగం శ్రీధర్, పాటి ప్రదీప్ రెడ్డి మోసీన్, కోలాశశికాంత్,తెల్లం వెంకటేశ్వర్లు, కంటెం నవీన్, భట్టి వెంకన్న,పర్సిక సోమలింగం,కాకా,నరసింహారావు,కాకా గాంధీ,చాపా ప్రవీణ్, ప్రసాద్,గడకారి రమేష్,(పండు) నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావంపై అంకిరెడ్డిగూడెంలో గ్రామసభ

**ముందస్తు ప్రణాళికకు శ్రీకారం**

**తాగునీరు,సాగునీరు కొరతను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ**

**సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్**





**చౌటుప్పల్, అక్టోబర్ 28 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం మధ్యాహ్నం 2:00 గంటలకు సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ అధ్యక్షతన ఎల్-నినో ప్రభావంపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.ఎల్-నినో ప్రభావంతో రాబోయే కాలంలో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో,ముందస్తు ప్రణాళికలో భాగంగా ఈ గ్రామసభను ఏర్పాటు చేశారు.త్రాగునీరు, సాగునీరు కొరతను ఎదుర్కొనుటకు ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టి రాబోయే విపత్తును సమర్థవంతంగా ఎదుర్కోవాలని సభలో తీర్మానించారు.ఈ సందర్భంగా వీబీజీ రామ్-జి ద్వారా ఉపాధి హామీ పనులు కల్పిస్తూ ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడం ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవాలని,నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడాలని సూచించారు.గ్రామ రైతులు,మహిళలు,గ్రామ ప్రజలందరికీ మండల స్థాయి అధికారులు ఎల్-నినో,వాతావరణ మార్పులు,పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ వి సత్యనారాయణ మండల ప్రజా పరిషత్ సూపరింటెండెంట్,ఈశ్వరయ్య ఏపిఓ,విశాల్ రెడ్డి ఆర్డబ్ల్యూఎస్ ఏఇ,శ్రీధర్ రెడ్డి-పశు వైద్య అధికారి,వీణా అగ్రికల్చర్ అధికారి, టిఏ,విద్యుత్ లైన్మెన్,చౌటుప్పల్ మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.వారితో పాటు పాలకవర్గ సభ్యులు బత్తుల అనుష,మహేష్ గౌడ్,దొడ్ల అండాలు శెట్టయ్య గౌడ్,దండుగల వెంకటేశం,బొమ్మని శ్రావణి స్వామి గౌడ్,సుర్వి సత్తయ్య గౌడ్ మాజీ సర్పంచ్, పర్ని శ్రీనివాస్ రెడ్డి,పర్ని శ్రీధర్ రెడ్డి,ముద్దం మల్లయ్య,ముద్దం బిక్షమయ్య,సుర్వి నరసింహ,దాసు గౌడ్,సత్తయ్య గౌడ్,ఇరగదిండ్ల నరసింహ,బొమ్మని సత్తయ్య,శ్యామల నరసింహ,ముద్దం భారతి,భీమగోని శోభ,అంగన్వాడీ టీచర్లు,పెండెం లక్ష్మి మహిళా సంఘం అధ్యక్షురాలు,ముద్దం మంజుల,రైతులు, యువకులు,మహిళలు,వివిధ పార్టీల రాజకీయ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకల్లో రక్తదానం చేసిన ఊటుకూరి రంజిత్.

**పేదల కష్టాలను తన కష్టాలుగా భావించే నాయకుడు**

**పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**




**ఖమ్మం అక్టోబర్ 28 ( తొలివార్త ):** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల ఆరాధ్య నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం వారి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లమోతు లక్ష్మయ్య పెరిక రామారావు ఊటుకూరు రంజిత్ తదితరులు పాల్గొని మంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఊటుకూరి రంజిత్ పాల్గొని రక్తదానం చేశారు. తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తం అందించాలని ఉద్దేశంతో నిర్వహించిన ఈ శిబిరంలో రక్తదానం చేయడం ద్వారా మానవతా దృక్పధాన్ని చాటుకున్నారు. పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న నాయకుడు పొంగులేటి ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరి రంజిత్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల ఆరాధ్య దైవం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందుగా గుర్తొచ్చే నాయకుడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని కొనియాడారు. పేద ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్న నాయకుడు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు. అలాంటి గొప్ప ప్రజా నాయకుడి జన్మదిన వేడుకల్లో పాల్గొనడం తమకు ఎంతో సంతోషంగా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. నాయకుడి జన్మదినాన్ని పురస్కరించుకొని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొనడం ఎంతో సంతృప్తినిచ్చిందని రంజిత్ పేర్కొన్నారు. రక్తదానం ఒకరి ప్రాణాలను కాపాడే గొప్ప సేవ అని ప్రతి ఒక్కరూ మానవత దృక్పథంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆయురారోగ్యాలతో ప్రియా సేవలు మరింత ముందుకు సాగాలి. మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో నిండు నూరేళ్లు జీవిస్తూ మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు ఆయన అందిస్తున్న సేవలు మరింత విస్తరించాలని కోరుకుంటూ ఆ భగవంతుడు వారికి మంచి ఆరోగ్యం ఆయుషు శక్తిసామర్థ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. మరోసారి తెలంగాణ రాష్ట్ర మంత్రి తమ అభిమాన నాయకులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరు రంజిత్ తెలిపారు.

# పట్టభద్రుల పోరులో ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్ సంచలన ఎజెండా!

**యువత,సాగునీరు,చేనేత హక్కులే శ్వాసగా సమరశంఖం**

**లక్ష్యం స్పష్టం-ఏ పార్టీ ముందుకు రాకుంటే స్వతంత్ర పట్టభద్రుడే మా అభ్యర్థి!**

**మునుగోడు,దేవరకొండ ప్రాంతాలకు 4 లక్షల ఎకరాల ఆయకట్టే ధ్యేయం**








**మునుగోడు, అక్టోబర్ 28 ( తొలివార్త ):** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఉమ్మడి నల్గొండ-ఖమ్మం-వరంగల్ జిల్లాల పట్టభద్రుల (గ్రాడ్యుయేట్)ఎమ్మెల్సీ ఎన్నికల వేడి పీక్ స్టేజ్‌కు చేరింది.విద్యావంతులు,మేధావులు, నిరుద్యోగుల గొంతుకను శాసనమండలిలో బలంగా వినిపించే ఈ కీలక సమరంలో ప్రముఖ సామాజిక సంస్థ"ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్"సంచలన నిర్ణయాలతో రంగంలోకి దిగింది. ఫౌండేషన్ అధినేత, ప్రముఖ సామాజిక వేత్త ఇ.ఎల్.వి భాస్కర్ రాబోయే ఎన్నికలకు సంబంధించిన సరికొత్త యాక్షన్ ప్లాన్‌ను అధికారికంగా ప్రకటించడంతో ఈ మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి.కేవలం ఒక మునుగోడు నియోజకవర్గానికే పరిమితం కాకుండా,రానున్న రోజుల్లో తెలంగాణ మొత్తం పర్యటించి ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని ఆయన ప్రకటించారు.

**ఎజెండాకు కట్టుబడితేనే మద్దతు.. లేదంటే సొంత అభ్యర్థి**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు లేదా రాజకీయ పార్టీలకు మద్దతు ఇచ్చే విషయంలో ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్ అత్యంత స్పష్టమైన, కఠినమైన విధివిధానాన్ని ప్రకటించింది.కేవలం గెలుపు గుర్రాలంటూ వచ్చే రాజకీయ ప్రయోజనాలకు కాకుండా,ప్రాంతీయ అభివృద్ధి, యువత ఉపాధి కోసం కట్టుబడి ఉండేవారికే తమ మద్దతు ఉంటుందని భాస్కర్ తేల్చి చెప్పారు.ఒకవేళ ఏ రాజకీయ పార్టీ కూడా ఈ ప్రాంతాల సమస్యల పరిష్కారానికి,యువత భవిష్యత్తుకు లిఖితపూర్వక హామీ ఇవ్వకపోతే,ఎవరి కోసమో వేచి చూడకుండా ఫౌండేషన్ తరపున ఒక సమర్థుడైన స్వతంత్ర (ఇండిపెండెంట్) పట్టభద్రుడిని నేరుగా అభ్యర్థిగా బరిలోకి దింపుతామని సంచలన ప్రకటన చేశారు.

4 లక్షల ఎకరాల ఆయకట్టు-సాగునీటి ప్రాజెక్టుల సాధనే శ్వాసగా:

ఈ ప్రాంత రైతాంగ,సాగునీటి సమస్యలపై ఫౌండేషన్ సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసింది.

**రాచకొండ ఎత్తిపోతల పథకం:**

సుదీర్ఘకాలంగా నలుగుతున్న రాచకొండ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సాధించడమే ప్రధాన లక్ష్యం.

**శివన్నగూడెం ప్రాజెక్టు:**

పెండింగ్‌లో ఉన్న శివన్నగూడెం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించడం.

మునుగోడు, దేవరకొండలకు జలసిరి:

ఈ ప్రాజెక్టుల ద్వారా వెనుకబడిన మునుగోడు మరియు దేవరకొండ ప్రాంతాల్లోని ప్రతి ఎకరాకూ నీళ్లు అందించడంతో పాటు, మొత్తంగా నాలుగు లక్షల ఎకరాలకు స్థిరమైన ఆయకట్టను అందించే బాధ్యతను ఎవరు తీసుకుంటారో వారి వైపే ఫౌండేషన్ నిలుస్తుందని స్పష్టం చేశారు.

**యువతకు ఉద్యోగాలు-క్రీడాకారులకు ప్రత్యేక వేదిక:**

మూడు జిల్లాల్లోని లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రథమ కర్తవ్యమని భాస్కర్ పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అద్భుతమైన క్రీడా నైపుణ్యం ఉండి,సరైన వేదికలు లేక మరుగున పడిపోతున్న క్రీడాకారులను గుర్తించి,వారికి నైపుణ్య శిక్షణ,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు దక్కేలా ప్రత్యేక కార్యాచరణను అమలు చేయనుంది.

**చేనేత కార్మికులకు శాశ్వత భరోసా.. రాచకొండ దసరా వైభవం:**

ఈ ప్రాంతంలో దశాబ్దాలుగా తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న చేనేత కార్మికుల సమస్యలపై ఫౌండేషన్ గట్టిగా నిలబడనుంది.చేనేత రంగానికి పూర్వవైభవం తేవడం,కార్మికులకు శాశ్వత ఉపాధి కల్పించే అంశాన్ని ఎన్నికల ఎజెండాలో చేర్చింది.అలాగే చారిత్రాత్మక వైభవం ఉన్న రాచకొండ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి"రాచకొండ దసరా ఉత్సవాలను"ప్రభుత్వ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

**మూడు నెలల పాటు క్షేత్రస్థాయి పర్యటనలు:**

ఈ ఎన్నికల ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇ.ఎల్.వి భాస్కర్,రానున్న మూడు నెలల పాటు నల్గొండ,ఖమ్మం,వరంగల్ జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాలు, ప్రధాన మున్సిపాలిటీలు,పల్లెపల్లెనా విస్తృతంగా పర్యటించనున్నారు.నిరుద్యోగ యువత, పట్టభద్రులు,కార్మికులతో నేరుగా మమేకమై,స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ఒక ప్రత్యేక"ప్రజా మేనిఫెస్టో"గా మారుస్తామని తెలిపారు.

# ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డా.చిలకల శ్రీనివాస్ యాదవ్

**డిగ్రీలు చేతిలో ఉన్నాయి.. యేటా 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ? హామీలు ఏమయ్యాయి..!?**

**ప్రభుత్వాన్ని నిలదీసిన డా.చిలకల శ్రీనివాస్ యాదవ్**



**చౌటుప్పల్, అక్టోబర్ 28 ( తొలివార్త ):** ఉమ్మడి వరంగల్, ఖమ్మం,నల్గొండ జిల్లాల్లో పట్టభద్రుల నిరుద్యోగ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని ఎమ్మెల్సీ అభ్యర్థి డా.చిలకల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.చదువుల కోసం సంవత్సరాల సమయం,తల్లిదండ్రుల కష్టార్జితం ఖర్చు చేసి డిగ్రీలు,పీజీలు పూర్తి చేసిన యువతకు తగిన ఉద్యోగాలు లభించకపోవడం ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు.పట్టాలు చేతిలో ఉన్నా ఉపాధి లేకపోతే ఉన్నత విద్య లక్ష్యం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ఉమ్మడి మూడు జిల్లాల్లో సుమారు 6.90 లక్షల మంది పట్టభద్రులు ఉండవచ్చని,వారిలో సుమారు 5.05 లక్షల మంది నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నారనే అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు.అయితే ఈ సంఖ్యలకు అధికారిక ధృవీకరణ అవసరమని,ప్రభుత్వం వాస్తవ గణాంకాలను జిల్లాల వారీగా ప్రజల ముందుంచాలని కోరారు.2023,2024,2025 సంవత్సరాల్లో ప్రతి జిల్లాలో డిగ్రీలు పూర్తి చేసినవారు ఎంతమంది? వారిలో ఉద్యోగాలు పొందినవారు ఎంతమంది? ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నవారు ఎంతమంది? ప్రభుత్వ,ప్రైవేటు రంగాల్లో ఎన్ని ఉద్యోగాలు కల్పించారు?ఎన్ని ప్రభుత్వ పోస్టులు ఖాళీగా ఉన్నాయి? అనే వివరాలను ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు.

**ఎన్నికల హామీలు అమలయ్యాయా?**

ఎన్నికల మేనిఫెస్టోలో యువతకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన లెక్కలు చెప్పాలని కోరారు.మొదటి ఏడాదిలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ,ఉద్యోగాల క్యాలెండర్,నిరుద్యోగ భృతి వంటి హామీలపై ప్రస్తుత పరిస్థితి ఏమిటో వెల్లడించాలని డా.చిలకల డిమాండ్ చేశారు. గ్రూప్-1,గ్రూప్-2,గ్రూప్-3,గ్రూప్-4 నియామకాలతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలపై పూర్తి వివరాలు ప్రకటించాలని,నియామక ప్రక్రియను పారదర్శకంగా,కాలపరిమితితో పూర్తి చేయాలని కోరారు.

**యువత నిరుద్యోగానికి బాధ్యత ఎవరిది?**

చదువుకున్న యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడుతోంది?స్థానిక పరిశ్రమలు,ప్రైవేటు కంపెనీల్లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?అని ప్రశ్నించారు.ప్రతి జిల్లాలో ఉద్యోగ మేళాలు నిర్వహించాలని,నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, స్టార్టప్‌లు,స్వయం ఉపాధి రంగాలకు రుణాలు అందించి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు కల్పించాలని సూచించారు. "పట్టభద్రులకు కావాల్సింది హామీలు కాదు,ఉద్యోగాలు.ప్రకటనలు కాదు అమలు.నిరుద్యోగ యువతకు సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే" అని స్పష్టం చేశారు.

# కొనిజర్ల మండలంలో ఘనంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు.

**పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు కోసూరి శ్రీనివాసరావు.**

**అమ్మపాలెం గ్రామ సర్పంచ్ షేక్ గాలిబ్ పాషా.**



**కొనిజర్ల అక్టోబర్ 28 ( తొలివార్త ):** బస్వాపురం గ్రామం నందు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని భగవంతుని కోరుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వంలో వారు ప్రముఖ భూమిక పోషిస్తున్నారు అని ఇందిరమ్మిండ్ల పంపిణీ చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు పెద్దన్నగా పాత్ర పోషిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి రాష్ట్రంలో అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోసూరి శ్రీనివాసరావు, అమ్మపాలెం సర్పంచ్ షేక్ గాలిబ్ పాషా, నాయకులు తూము అప్పారావు రాయల పుల్లయ్య నల్లమోతు లక్ష్మయ్య ఖాన్ పెల్లి పిచ్చయ్య చావుగాని నాగేశ్వరరావు పందేళ్ళ దుర్గారావు చల్లా భాస్కర్ ఇంజ రమేష్ కమటాల కృష్ణ జయకృష్ణ కోసూరి నాగ ఖంపెల్లి అనంత రాములు కర్నాటి నాగరాజు గుడివాడ వెంకటేశ్వర్లు చింతల వాసు సురేష్ సముద్రాల ఎల్లారావు మద్దినేని సైదులు వింజం మోహన్రావు ఓరిగంటి రవి పాలకుర్తి ఉపేందర్ పెనుకొండ సాయి ఊటుకూరి రంజిత్ చింతల ఎల్లారావు పెరిక రామారావు పోతురాజు సురేష్ కనకరాజు ఆంజనేయులు లక్ష్మణ్ శ్రీను భద్రయ్య సంపత్ శ్రీను తోని భాను ప్రసాద్ కృష్ణ సంపత్ ఉపేందర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంతంగి జడ్పీ స్కూల్,అంగన్వాడీ సెంటర్ లో అవగాహన సదస్సు

**బాలికల భద్రత,బాల్య వివాహాలపై విద్యార్థినులకు కౌన్సెలింగ్**





**చౌటుప్పల్, అక్టోబర్ 28 ( తొలివార్త ):** మహిళా శిశు సంక్షేమ,దివ్యాంగుల,వయో వృద్ధుల సంక్షేమ శాఖ,జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్,స్కోప్ ఎన్జీవో ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం పంతంగి జిల్లా పరిషత్ పాఠశాలలో మరియు అంగన్వాడీ సెంటర్ లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా సాధికారత కేంద్రం (విమెన్ ఎంపవర్మెంట్ హబ్) మరియు స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో...

**బాలికల విద్య, ఆరోగ్యం,భద్రత**

**బాల్య వివాహాలు,హ్యూమన్ ట్రాఫికింగ్,చైల్డ్ లేబర్**

**పోక్సో చట్టం,డ్రగ్స్ వినియోగం దుష్పరిణామాలు**

హెల్ప్ లైన్ నంబర్లు,టోల్ ఫ్రీ నంబర్ల గురించి విద్యార్థినులకు వివరంగా వివరించడం జరిగింది.అలాగే నిరంతరం అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని,ప్రతి బాలికకు సమాన అవకాశాలు,సురక్షిత వాతావరణం కల్పించడానికి సమాజం మొత్తం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు.టోల్ ఫ్రీ నంబర్ వాల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్ (హబ్)భార్గవి,అంగన్వాడీ సూపర్వైజర్ ఉపేంద్ర,హై స్కూల్ హెడ్మాస్టర్ ఎస్.సత్యనారాయణ,ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్లు,స్కోప్ మండల కోఆర్డినేటర్ బి.నరసింహ రాజు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ.12 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించిన

**ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు**




**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 28 ( తొలివార్త ):** పినపాక మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన అంగన్వాడీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో బుధవారం నాడు పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు పాల్గొని భవనాన్ని ప్రారంభించారు.చిన్నారులకు మెరుగైన విద్య, పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ సేవలు అందించడంలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల అభివృద్ధికి, గర్భిణులు, బాలింతలకు అవసరమైన సేవలను అందించేందుకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం,ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. నూతన అంగన్వాడీ భవనం అందుబాటులోకి రావడంతో సీతంపేట గ్రామంలోని చిన్నారులకు, మహిళలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎంపీడీవో, మండల అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అభయ హస్తం పథకం ఏమైంది..?

**సిఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన బిఆర్ఎస్వి నేత**

**3 ఏళ్లయినా దళితులకు 12 లక్షల హామీ అమలు కాలేదు**

**ఊదరి రాకేష్ మాదిగ డిమాండ్**



**చౌటుప్పల్ అక్టోబర్ 28 ( తొలివార్త ):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 3 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద దళిత సామాజిక అభివృద్ధికి నిధులు విడుదల చేయలేదని బిఆర్ఎస్వి చౌటుప్పల్ మున్సిపల్ నాయకుడు ఊదరి రాకేష్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు దళిత బంధు పథకాన్ని మరచి అంబేద్కర్ అభయ హస్తం పథకం అని పేరు పెట్టి నేటికి 3 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆ పథకం పేరే లేదు,ఊసే లేదని ఆయన విమర్శించారు.బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన దళిత బంధు పథకం కింద 10 లక్షలు ఇస్తే,మేము కాంగ్రెస్ వాళ్లం అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద ఒక కుటుంబానికి 12 లక్షలు ఇస్తాం అని చెప్పి గద్దె ఎక్కి కూర్చున్న సీఎం రేవంత్ రెడ్డి ఏమైందని ప్రశ్నించారు.మాకు ఇస్తా అని చెప్పిన అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద 12 లక్షల రూపాయలు ఎప్పుడు ఇస్తారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని,సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.మీకు ఏమైనా చిత్తశుద్ధి ఉంటే,అంబేద్కర్ పై గౌరవం ఉంటే వెంటనే చెప్పిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# మంత్రి పొంగులేటి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసివృద్ధాశ్రమంలో అన్నదానం చేసిన

**ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**





**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 28 ( తొలివార్త ):** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు, ఇందిరమ్మ ఇండ్ల శ్రీనన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రజల సంక్షేమం కోసం మరింత అంకితభావంతో సేవలందిస్తూ, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారి దివ్య ఆశీస్సులతో మంత్రి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు విశేష సేవలు అందించాలని మనస్ఫూర్తిగా,కోరుకున్నారు.అనంతరం భద్రాచలంలోని సరోజినీ వృద్ధాశ్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు అన్నప్రసాదాన్ని అందించి, వారి ఆశీర్వాదాలు పొందారు. పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ ఉపసర్పంచ్ రత్నం కవిత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు మెంబర్లు, మహిళా నాయకురాళ్లు, యువజన నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ వర్షంలోనూ ఆగని ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల పోరాటం.

**నిరావధిక సమ్మెకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే చంద్రావతి.**

**16వ రోజుకు చేరిన నిరావధిక సమ్మె.**



**ఖమ్మం అక్టోబర్ 28 ( తొలివార్త ):** ఖమ్మంలో భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తమ న్యాయమైన హక్కుల కోసం ఆందోళన కొనసాగిస్తున్న ఎన్హెచ్ఎం ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఉద్యోగ భద్రత సమాన పనికి సమాన వేతనం మహిళలకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తక్షణమే స్పందించి ఎన్హెచ్ఎం ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఉద్యోగుల హక్కులను ప్రభుత్వం కాపాడాలని కోరారు.

# స్వర్ణగిరి దివ్యక్షేత్రంలో వైభవంగా దీపాలంకరణ సేవ

**దీపకాంతులతో దేదీప్యమానంగా వెలిగిన ఆలయ ప్రాంగణం**



**భువనగిరి స్వర్ణగిరి అక్టోబర్ 28 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి తిరువీధి ఉత్సవం అనంతరం స్వర్ణగిరి దివ్యక్షేత్రంలో దీపాలంకరణ సేవను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. దీపాల వెలుగులతో ఆలయ ప్రాంగణం దేదీప్యమానంగా ప్రకాశిస్తూ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆలయమంతా భక్తిమయ వాతావరణం నెలకొనడంతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. దీపాలంకరణ సేవలో భాగంగా ఆలయ ప్రాంగణాన్ని దీపాలతో అలంకరించడంతో ఆ ప్రాంతమంతా కాంతులీనింది. తిరువీధి ఉత్సవం అనంతరం నిర్వహించిన ఈ సేవ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. దీపాల కాంతుల మధ్య స్వామివారి సన్నిధి ఆధ్యాత్మిక వైభవంతో విరాజిల్లింది. ఈ సందర్భంగా అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణల నడుమ శ్రీ స్వామివారికి అర్చనలు నిర్వహించి, కర్పూర మంగళహారతులు సమర్పించారు. వేదమంత్రాల నడుమ సాగిన పూజా కార్యక్రమాలు భక్తుల్లో భక్తిభావాన్ని మరింత పెంపొందించాయి. శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు స్వామివారికి నమస్కరించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు భక్తిపారవశ్యంతో శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. స్వామివారి దివ్యదర్శనం, దీపాలంకరణ సేవతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. భక్తులు స్వామివారి అనుగ్రహం కలగాలని ప్రార్థిస్తూ భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. తిరువీధి ఉత్సవం అనంతరం నిర్వహించిన దీపాలంకరణ సేవ స్వర్ణగిరి దివ్యక్షేత్ర ఆధ్యాత్మిక వైభవాన్ని చాటిచెప్పింది. దీపాల కాంతులు, వేదమంత్రోచ్చారణలు, మంగళహారతుల మధ్య ఆలయ ప్రాంగణం భక్తులకు ఆహ్లాదకరమైన ఆధ్యాత్మిక అనుభూతిని అందించింది.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

**ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర తుళ్లూరి బ్రహ్మయ్య**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 28 ( తొలివార్త ):** తెలంగాణా రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి (శీనన్న) జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లో మంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య,ఈకార్యక్రమంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## 268 మంది విద్యార్థుల బోర్డు పరీక్ష రుసుమును చెల్లించిన ఉన్నతి శిక్ష ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి




**రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 28 ( తొలివార్త ):** రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండలంలోని 9 ప్రభుత్వ పాఠశాలు మరియు వెల్జాల్ లో ఉన్న ఒకేషనల్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 268 మంది విద్యార్థుల బోర్డు పరీక్ష రుసుమును ఉన్నతిడశిక్ష ఫౌండేషన్ నుండి చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో అందజేయడం జరిగింది. చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాలయాలను మరియు కళాశాలలను ప్రోత్సహిస్తే , నాణ్యమైన ఉచిత విద్యా అందుబాటులో ఉంటే విద్యార్థులు మంచి విజయాలు సాధించవచ్చు అనే ప్రేరనాత్మక లక్షంతో మా ఫౌండేషన్ పనిచేస్తుందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి పట్టుదలతో చదివి ఉత్తమ మార్కులు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని మరియు ఉన్నతమైన స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ బండి రఘుపతి, సభ్యులు వసపుల రమేష్, మూడవత్ శివ, నితిన్, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాయుధ్యాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్కపురంలో అంగన్వాడీ కేంద్రం పునరుద్ధరణ పూర్తి-ప్రారంభించిన సర్పంచ్

**గ్రామ పంచాయతీ నిధులతో మరమ్మతులు-చిన్నారులకు మెరుగైన వాతావరణం**



**చౌటుప్పల్, అక్టోబర్ 28 ( తొలివార్త ):** చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో దెబ్బతిన్న అంగన్వాడీ కేంద్రానికి గ్రామ పంచాయతీ నిధులతో మరమ్మతులు,పునరుద్ధరణ పనులు చేపట్టి పూర్తి చేశారు.బుధవారం గ్రామ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ పునరుద్ధరించిన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు.చిన్నారులకు మెరుగైన వాతావరణంలో అంగన్వాడీ సేవలు అందించేందుకు గ్రామ పంచాయతీ నిధులతో ఈ పనులు చేపట్టడం జరిగిందని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు సుంకరి విజయ్ కుమార్ గౌడ్,పొట్లపల్లి శివశంకర్ గౌడ్,సంగెం రవితేజ,ఒంటెద్దు రాజు,కొత్త మహేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## 38 ఏళ్ల ఉపాధ్యాయ సేవలకు ఘన సన్మానం

**విద్యార్థుల భవిష్యత్తుకు విజయలక్ష్మి చేసిన సేవలు అభినందనీయం**



**పాల్వాయి, అక్టోబర్ 28 ( తొలివార్త ):** గుర్రంపోడు మండలం పాల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏం. విజయలక్ష్మి పదవీ విరమణ సందర్భంగా బుధవారం పాఠశాలలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు వై. రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాలం నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, 38 ఏళ్ల పాటు ఉపాధ్యాయురాలిగా విజయలక్ష్మి అందించిన సేవలను కొనియాడారు. ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. మండల విద్యాధికారి నోముల యాదగిరి మాట్లాడుతూ పాల్వాయి పాఠశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం 100 శాతం ఉత్తీర్ణతతో పాటు ట్రిపుల్ ఐటీ ర్యాంకులు సాధించడంలో ఉపాధ్యాయ బృందం కృషి ఎంతో ఉందన్నారు. అనంతరం విజయలక్ష్మిని ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ దేవి ప్రసన్న మాజీ డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల ఆధ్వర్యంలో

**ఘనంగా కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి జన్మదిన వేడుకలు**




**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 28 ( తొలివార్త ):** పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి జన్మదిన వేడుకలను, మరియు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేరువేరుగా బుధవారం పాల్వంచ లో ఘనంగా నిర్వహించారు. పాల్వంచ మండలంలోని కార్పొరేషన్ కార్యాలయం ప్రక్కన జరిగిన కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా కొత్వాల విమలాదేవి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వూకంటి గోపాలారావు, డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారిల పలువురు పాల్గొని కార్పొరేటర్లు, పంచాయితీల సర్పంచ్‌లు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి,ని శాలువులతో సన్మానించి పూల బొకేలు చేతికి అందించి, పుట్టిన రోజు శుభాకాంక్షలు ఆమెకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు డాక్టర్ బి.ఎస్. రావు, పైడిపల్లి జయలక్ష్మి, బానోత్ బాలూ నాయక్, సీరపు సుగుణ, నూకల సరిత మాలంపాటి భవిత, దంతబోయిన నరేష్, కాంగ్రెస్ నాయకులు జాలె జానకి రెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, మహీపతి రామలింగం, కొండం వెంకన్నగౌడ్, నూకల రంగారావు, గంగిరెడ్డి భువనసుందర్ రెడ్డి, నరిగె సుజాత, చల్లగుండ్ల,సుజాత,లక్ష్మీ,వై.వెంకటేశ్వర్‌రావు, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, చింతా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 28 ( తొలివార్త ): ప్రతి నిధి** నవంబర్ 1తేదీన ఢిల్లీ రాంలీల మైదానం ధర్నాకు కుత్బుల్లాపూర్ నుండి 150 మంది సీనియర్ నాయకులు, కార్యకర్తలు: జాబితాను అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి, నర్స భూపతి రెడ్డి.ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ ) ఆధ్వర్యంలో నవంబర్ 1వ తేదీన ఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీల మైదానంలో భారీ ఎత్తున జరగబోయే ఓట్ బచావో -- దేశ్ బచావో ధర్నా కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి భారీగా క్యాడర్ తరలివెళ్తోంది. ఈ ధర్నాను విజయవంతం చేసేందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్స భూపతి రెడ్డి ల ఆధ్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో నియోజకవర్గం నుండి ఢిల్లీ ధర్నాలో పాల్గొనడానికి వెళ్తున్న 150 మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తల అధికారిక పేర్ల జాబితాను (లిస్ట్ ) ఈరోజు నాయకులు సిద్ధం చేశారు ఈ లిస్ట్‌ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్స భూపతి రెడ్డి లు కలిసి, ఈరోజు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, ఢిల్లీ ధర్నాకు సంబంధించిన ఏర్పాట్లపై టీపీసీసీ అధ్యక్షులతో వారు చర్చించారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఏఐసీసీ పిలుపునిచ్చిన ధర్నాను విజయవంతం చేస్తామని ఈ సందర్భంగా నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్జించిన బంజర ఆదివాసులు

**గిరిజన హక్కుల కోసం సమరశంఖం...**

**ప్రభుత్వ మెడలు వంచైనా హక్కులు సాధిస్తాం..**

**'తండా నిద్ర'తో ఉద్యమ జ్వాలలి !**

**చేవెళ్ల డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలి**

**మైదాన ప్రాంత లంబాడీలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలి**

**భద్రాచలం నుంచి హక్కుల పోరాటానికి శ్రీకారం చుట్టిన**

**సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ హుస్సేన్ నాయక్**





**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు అక్టోబర్ 28 ( తొలివార్త ):** గిరిజనుల హక్కుల సాధన కోసం మరో ఉద్యమం పురుడు పోసుకుంది. ఏళ్ల తరబడి తమకు దక్కాల్సిన న్యాయమైన హక్కుల కోసం ఎదురుచూస్తున్న గిరిజనుల గొంతుకగా 'తండా నిద్ర' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ హుస్సేన్ నాయక్ ఆధ్వర్యంలో భద్రాచలం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర గిరిజన హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. గిరిజనుల సమస్యలను ప్రభుత్వానికి బలంగా వినిపించడం, ఇచ్చిన హామీలను అమలు చేయించేలా ఒత్తిడి తీసుకురావడం, హక్కుల సాధన కోసం గిరిజన సమాజాన్ని ఐక్యం చేయడమే ఈ ఉద్యమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు స్పష్టం చేస్తున్నారు.

**హామీలు మాటలకే పరిమితమా?**

గిరిజనుల అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం వంటి అంశాలపై ఇచ్చిన హామీలు ఆచరణలోకి రావాలని సేవాలాల్ సేన డిమాండ్ చేస్తోంది. ముఖ్యంగా చేవెళ్ల డిక్లరేషన్‌ను అమలు చేయాలని, మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్న లంబాడీలకు చట్టసభల్లో తగిన అవకాశం కల్పించాలని కోరుతోంది. గిరిజనుల ఆకాంక్షలను విస్మరించకుండా వారి సమస్యలకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఉద్యమ నాయకత్వం స్పష్టం చేస్తోంది.

**తండాల నుంచే ఉద్యమ గళం!**

గిరిజనుల సమస్యలు కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా ప్రతి తండాలో చర్చకు రావాలని, ప్రతి గిరిజన కుటుంబంలో హక్కుల పట్ల అవగాహన పెరగాలని 'తండా నిద్ర' కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు పేర్కొంటున్నారు. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, వారి ఆకాంక్షలను ప్రభుత్వానికి చేరవేయడం, హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించడం ఈ యాత్ర లక్ష్యమని చెబుతున్నారు.

**హక్కులు అడుక్కునేవి కాదు.. పోరాడి సాధించుకునేవి!**

గిరిజనుల హక్కుల విషయంలో ఇకపై నిర్లక్ష్యాన్ని సహించేది లేదనే సంకేతాన్ని ఈ యాత్ర ద్వారా బలంగా వినిపిస్తున్నారు. న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని కొనసాగిస్తామని, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి తమ సమస్యలకు పరిష్కారం సాధిస్తామని సేవాలాల్ సేన నాయకత్వం స్పష్టం చేస్తోంది. "మా హక్కుల కోసం మా పోరాటం.. మా భవిష్యత్తు కోసం మా ఉద్యమం.. మా న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు వెనక్కి తగ్గేది లేదు" అనే నినాదంతో గిరిజన సమాజంలో చైతన్యం నింపే దిశగా 'తండా నిద్ర' యాత్ర సాగుతోంది. చేవెళ్ల డిక్లరేషన్ అమలు, మైదాన ప్రాంత లంబాడీలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం వంటి ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని సేవాలాల్ సేన కోరుతోంది. గిరిజనుల గళం వినిపించాలి.. హక్కులకు భరోసా కలగాలి.. ఇచ్చిన హామీలు అమలవ్వాలి! ఇదే 'తండా నిద్ర' యాత్ర ప్రధాన నినాదం.

# తప్పుడు రైతు డిక్లరేషన్ ప్రభుత్వం రద్దు చేయాలి

**తిరుమల గిరి లో ధాన్యం ధరలను ఒకేసారి 1000తీం క్వింటాలుకు ధర తగ్గించిన వ్యాపారుల విధానానికి వ్యతిరేకంగా రాస్తారోకో చేస్తున్న రైతన్న ల పై పోలీసులు లాఠిచార్జీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**తాటికొండ సీతయ్య మాజీ ఎం.పి. పి,బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు**



**తుంగతుర్తి అక్టోబర్ 28 ( తొలివార్త ):** కరెంట్ కోతలతో వేసిన వరిపంట ఇంటికి చేరుతదో, చేరదో. అని బిక్కు, బిక్కు మంటూ ఆవేదన పడుతున్న రైతాంగం పై ప్రభుత్వం రైతు డిక్లరేషన్ పేరుతో మూలిగే నక్క పై తాటి పండు పడ్డ చందంగా ప్రభుత్వ విధానం ఉందని అన్నారు.. యాసంగిలో వరిపంట వేయొద్దు అని ప్రకటించిన ప్రభుత్వం ఒకవేళ ఎవరైనా వరిపంట వేసుకుంటే ఆది విత్తనాలు ఖరీదు చేసేటప్పుడే డీలరు వద్దనే నేను వేసుకున్న వరిపంట మొలకేత్త కున్న, కరెంట్ లేక. నీళ్లు సరిపోక ఎండిపోయినా, డీలరు కు కాని, ప్రభుత్వానికి కాని ఎలాంటి భాధ్యత లేదని, జరిగే నష్టాన్ని నేనే భరిస్తానని అగ్రిమెంట్ తీసుకోవడమంటే, రైతంగాన్ని మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. వెంటనే ఆ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. ఏదేని కారణం చేత పంట వేసిన రైతు నష్ట పోతే పూర్తి భాధ్యత ప్రభుత్వానిదే ఉండాలని అన్నారు. ఈ అగ్రిమెంటు విధానం అమలైతే నకిలీ విత్తనావిక్రయ కంపినిలూ, డీలర్లు పుట్టుకోస్తారని అన్నారు. ఇందులో నకిలీలతో ప్రభుత్వం, అధికారులు కుమ్మక్కాయ్యే అవకాశాలు మెండుగా ఉంటాయాని అన్నారు. రైతు ను కాపాడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా దివాలా తీయించే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతుల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం గురికాకా తప్పదని అన్నారు. మోసపూరిత విధానాలతో, రైతంగాన్ని దివాలా తీయించిన కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు.జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్. మండల నాయకులు గుడిపాటి వీరయ్య. మట్టిపెల్లి వెంకట్. కన్నెబోయిన కళ్యాణ్. గుగులోత్ సుధాకర్ నాయక్. తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు ప్రక్రియ వేగవంతగా చేసుకోవాలి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ , దుండిగల్ బీఆర్ఎస్ సర్కిల్ ప్రెసిడెంట్ సంజీవ రెడ్డి.



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 28 ( తొలివార్త ): ప్రతి నిధి.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ దుండిగల్ డివిజన్ శంభీపూర్ కేవీఆర్ కాలనీలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస అభ్యర్థి విజయానికి కాలనీ సభ్యులు, పార్టీ నాయకులు కృషి చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ , దుండిగల్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మద్దికుంట సంజీవరెడ్డి తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కెవిఆర్ కాలనీ నాయకులు కాలని సభ్యుల నమోదు ప్రక్రియ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్హులైన పట్ట భద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిఆర్ కాలనీ ప్రెసిడెంట్ శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ యువ నాయకులు శ్రీశైలం యాదవ్, కాలనీ సభ్యులు కృష్ణా రావు, తిరుపతి రెడ్డి, ధర్మారావు, నరసింహ, ఇంద్రసేన, వేణు, రాంబాబు, రామారావు, రాంచందర్ రావు, శ్రీదేవి, సీనివాసమ్మ విజయ, కృష్ణవేణి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

**ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర తుళ్లూరి బ్రహ్మయ్య**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 28 ( తొలివార్త ):** తెలంగాణా రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి (శీనన్న) జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లో మంత్రి నివాసంలోమర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య,ఈకార్యక్రమంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## యువత సైబర్ నేరాల పట్ల అవగాహన, అప్రమత్తత కలిగి ఉండాలి

**ఎస్సై సి హెచ్ గోపాల్ రెడ్డి.**




**సూర్యాపేట (నేరేడుచర్ల) అక్టోబర్ 28 ( తొలివార్త ):** ప్రస్తుత సమాజంలో యువత, మహిళలు, విద్యార్థులు సైబర్ మోసాల పట్ల అవగాహనతో పాటు అప్రమత్తత కలిగి ఉండటం వల్ల నేరాలని అరికట్టవచ్చని నేరేడుచర్ల ఎస్ఐ సిహెచ్ గోపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు సైబర్ ఆన్లైన్ మోసాలు, డ్రగ్స్ అనర్థాలు, సురక్షిత డ్రైవింగ్ పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.... సెల్ ఫోన్ల వినియోగంలో వ్యక్తిగత గొప్యత పాటించాలని, అనవసరమైన సమాచారము, వ్యక్తిగత ఫోటోలు వేరే వారితో పంచుకోవడం వల్ల జరిగే అనర్థాలను వివరించారు.ఆన్లైన్ సైబర్ మోసాలకి గురైతే 1930 కాల్ చేయాలని,మహిళలు, విద్యారినులు అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్ లకు,ఆకాతాయి వేధింపులకు గురైతే 1945 కి కాల్ చేయాలన్నారు. సోషల్ మీడియా యాప్సులలో ప్రొఫైల్ సెట్టింగ్స్ ని సెక్యూరిటీ లాక్ చేసుకోవడం వల్ల వ్యక్తిగత సమాచారం గొప్యంగా ఉంచుకోవచ్చుని, యువత విద్యార్థులు మాదకద్రవ్యాలకి దూరంగా ఉండాలని, క్షణకాలం ఆనందం కోసము జీవితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు. మైనర్ డ్రైవింగ్,రాష్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం ద్వారా జరిగే ప్రమాదాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొణతం సీతారాశిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వి.చారి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి పుట్టిన రోజు సందర్భంగా లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

**ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు**




**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 28 ( తొలివార్త ):** మణుగూరు మండలం సమితి సింగారం గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ స్వామివారిని ప్రార్థించారు. జన్మదినం సందర్భంగా ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమాన్ని కొనసాగించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## రెడ్లరేపాకలో ఎల్ఈఓపై అవగాహన సదస్సు

**రైతులకు పథకాలపై వివరించిన సర్పంచ్ దేశ బోయిన బాలస్వామి యాదవ్**




**వలిగొండ, అక్టోబర్ 28 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రెడ్లరేపాక గ్రామంలో ఎల్ఈఓపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సంబంధిత కార్యక్రమాలు, నీటి గుంటల ప్రాధాన్యత, రాంజీ కార్యక్రమానికి సంబంధించిన అంశాలపై గ్రామ సర్పంచ్ దేశ బోయిన బాలస్వామి యాదవ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు వివరించారు. గ్రామంలో వ్యవసాయ అభివృద్ధికి, రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి సదస్సులు ఉపయోగపడతాయని ఈ సందర్భంగా వివరించారు. నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడం, వర్షపు నీటిని సంరక్షించడం, నీటి గుంటల ప్రాధాన్యతను గుర్తించడం ద్వారా వ్యవసాయానికి మేలు జరుగుతుందని రైతులకు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై రైతులు, గ్రామ ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, సంబంధిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్, కొత్తపేట సూపర్ సి.ఓ. ఒ.డి.ఎన్.ఐ. బ్రాంచ్
# ఘనంగా నారాయణ ప్రీమియర్ లీగ్ (ఎన్.పి.ఎల్.) క్రీడా సంబరాలు





**కొత్తపేట, 28 అక్టోబర్ (తొలివార్త ) :** కొత్తపేటలోని నారాయణ స్కూల్ ఆధ్వర్యంలో అక్టోబర్ 27, 2026న నారాయణ ప్రీమియర్ లీగ్ (ఛీూ) క్రీడా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, శారీరక దృఢత్వాన్ని మెరుగుపరచడం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, జట్టుగా పనిచేసే నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలుగా నిలిచాయి. విద్యతో పాటు క్రీడలకు సముచిత ప్రాధాన్యతనిస్తూ, విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని అన్ని రంగాల్లో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు నారాయణ విద్యాసంస్థలు నిరంతరం కృషి చేస్తున్నాయి. ఈ క్రమంలో నిర్వహించిన నారాయణ ప్రీమియర్ లీగ్ విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ, వారి ప్రతిభను ప్రదర్శించేందుకు చక్కని వేదికగా నిలిచింది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటూ తమ క్రీడా నైపుణ్యాలను, పట్టుదలను, పోటీతత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి జి.ఎం. గోపాల్ రెడ్డి,ఏజీఎం శ్రీ హేమాంబర్, ప్రిన్సిపాల్ శ్రీ మహేశ్వర్ రెడ్డి, ఏఓ శ్రీ ఫణి, ఆర్ఐ శ్రీ రవి ప్రసాద్, అకడమిక్ డీన్ శ్రీ నరేష్ రెడ్డి, పీఈటీ శ్రీ ప్రవీణ్ మార్గదర్శకత్వం వహించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, క్రీడల ద్వారా గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వం, ఆత్మవిశ్వాసం, సహనం, పట్టుదల, పరస్పర గౌరవం అలవడతాయని వారు పేర్కొన్నారు. క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, ఆరోగ్యకరమైన జీవనశైలికి, మానసిక ఉల్లాసానికి, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యానికి పునాదిగా నిలుస్తాయని నిర్వాహకులు తెలిపారు. జట్టులోని ప్రతి సభ్యుడి పాత్ర కీలకమని, సమష్టి కృషి, క్రమశిక్షణ, అంకితభావం ద్వారా మాత్రమే విజయాన్ని సాధించగలమనే విలువైన సందేశాన్ని ఛీూ విద్యార్థులకు అందించింది.విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి, వారికి తగిన ప్రోత్సాహం అందించడం ద్వారా భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులుగా ఎదిగేందుకు మార్గం సుగమం చేయవచ్చని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది. విద్యార్థుల శారీరక, మానసిక, సామాజిక వికాసానికి ప్రాధాన్యతనిస్తూ, నాణ్యమైన విద్యతో పాటు విలువలతో కూడిన సమగ్ర విద్యను అందించడమే నారాయణ స్కూల్ ధ్యేయమని నిర్వాహకులు స్పష్టం చేశారు.

# ప్లాస్టిక్, యూరియా, కల్తీ చక్కెరను కనిపెట్టండిలా



నేటి రోజుల్లో స్వచ్ఛమైన ఆహారం దొరకడం కష్టంగా మారిపోయింది. అధిక లాభాలు పొందాలన్న ఆలోచనతో ఆరోగ్యానికి ఎంతో హాని కలిగించే రసాయనాలను కలిపి ప్రతి ఆహారాన్ని కల్తీ చేసి అమ్మేస్తున్నారు. స్వచ్ఛమైన వస్తువుకు, కల్తీ వస్తువుకు మధ్య తేడాను గుర్తించడం కష్టంగా మారిపోతుంది. అదేవిధంగా, ఈ రోజుల్లో కొంతమంది చక్కెరను కూడా కల్తీ చేసి అమ్ముతున్నారు. పంచదారలో యూరియాను కలిపి అమ్మేస్తున్నారు. వీటితో పాటు చిన్న చిన్న ప్లాస్టిక్ ముక్కలను పొడి చేసి కలుపుతున్నారు. చాక్ పౌడర్, తెల్ల ఇసుక కలిపి కల్తీ చక్కెరను తయారు చేస్తున్నారు. ఈ విషపూరిత చక్కెరను తినడం వల్ల ఎన్నో ప్రాణాంతక రోగాల బారిన పడుతున్నారు. ఇలా కల్తీ అయిన చక్కెరను ఎలా గుర్తించాలో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.

**క్యాన్సర్ కారకం...**

ఇలాంటి కల్తీ చక్కెర తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై చాలా చెడు ప్రభావం పడుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇలా పంచదారను తినడం వల్ల విరేచనాలు, గుండె జబ్బులు, మధుమేహం, అలెర్జీల ప్రమాదాన్ని పెంచుతుంది. ప్లాస్టిక్ చక్కెర తినడం వల్ల క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుంది. అంతేకాకుండా పంచదారలో కలిపిన యూరియా వల్ల కిడ్నీలకు చాలా హానికరం.

**ఇలా కనిపెట్టండి...**

కల్తీ చక్కెరను గుర్తించడానికి ఎఫ్ఎస్ఎస్ఏఐ కొన్ని సులభమైన మార్గాలను ఇచ్చింది. దీని సహాయంతో మీరు స్వచ్ఛమైన పంచదరాను, కల్తీ చక్కెరను సులభంగా గుర్తించవచ్చు. చక్కెరలో సున్నం లేదా ప్లాస్టిక్ పొడి ఉందో లేదో తనిఖీ చేయడానికి చిన్న పరీక్ష చేయాలి. ఇందుకోసం ఒక గాజు గ్లాసులో నీటిని తీసుకోండి. ఆ నీటిలో ఒక టీస్పూన్ పంచదార వేసి కరిగించాలి. పంచదార నీటిలో బాగా కరిగితే అది స్వచ్ఛంగా ఉంటుంది. అలా కాకుండా నీళ్లలో కొన్ని కణాలు కరగకుండా చిన్నగా కనిపిస్తూ ఉంటే అది కల్తీదని అర్థం. ప్లాస్టిక్ కణాలు కలిస్తే దాని కణాలు నీటి కింది భాగంలో గడ్డకట్టుకుపోవడం కనిపిస్తుంది.

చక్కెరలో యూరియాను కలిపి ఉంటే ఎఫ్ఎస్ఎస్ఏఐ మరో సులభమైన మార్గాన్ని సూచించింది. ఇందుకోసం నీటిలో పంచదారను కలిపి కరిగించాలి. ఆ నీరు అమ్మోనియా వాసన వస్తే అది కల్తీ చక్కెర అని అర్థం. వాసన రాకపోతే పంచదార స్వచ్ఛమైనది అర్థం చేసుకోవాలి.

స్వచ్ఛమైన పంచదారను కూడా అతిగా తింటే సమస్యలు తప్పవు. శరీరానికి అవసరమైనదానికంటే అధికంగా పంచదారను తింటే అధిక నిద్ర వచ్చేస్తుంది. తీవ్ర అలసటగా అనిపిస్తుంది. కొందరిలో మొటిమల సమస్యలు ఎక్కువైపోతాయి. పొట్ట భాగంలో కొవ్వు పెరుగుతుంది. త్వరగా బరువు పెరిగే అవకాశం ఎక్కువ. చక్కెర అధికంగా ఉన్న ఆహారం తినడం వల్ల ఇతర ప్రాణాంకత వ్యాధులు కూడా వచ్చే ప్రమాదం ఎక్కువే. కాబట్టి పంచదారను ఎంత తక్కువగా తింటే మంచిది.

## జుట్టు ఒత్తుగా పెరగాలంటే
# ఈ శ్రీలంక ఆయిల్ వాడాల్సిందే..

మారుతున్న వాతావరణం ఆరోగ్యంతో పాటు జుట్టును కూడా దెబ్బతీస్తుంది. ముఖ్యంగా చెమట ధూళి కారణంగా జుట్టు రాలడం ప్రతి ఒక్కరు ఎదుర్కునే సమస్య. తల దువ్వుతున్నప్పుడు జుట్టు గుప్పిళ్ల కొద్దీ ఊడిపోతూ ఉంటుంది. ఇది చాలామందిలో డిప్రెషన్ కు దారితీస్తుంది. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టడానికి చాలా ఉత్పత్తులు వాడి ప్రయోజనం లేక నిరాశ పడుతుంటారు. అలాంటి వారికి మెరుగ్గా ఉపయోగపడేదే శ్రీలంక హెర్బల్ హెయిర్ ఆయిల్. శ్రీలంక ప్రజలు సాంప్రదాయ పద్ధతిలో తయారుచేసే ఈ ఆయిల్ జుట్టు రాలడాన్ని నియంత్రించడమే కాకుండా జుట్టు ఆరోగ్యంగా, ఒత్తుగా పెరిగేలా కూడా చేస్తుంది. ఈ నూనెను ఎలా తయారు చేయాలో.. దీనికి కావలసిన పదార్థాలేంటో తెలుసుకుంటే..

జాగ్రత్త.. బొప్పాయిని ఈ ఆహారాలతో కలిపి అసలు తినకూడదు..!

కావలసిన పదార్థాలు.. కొబ్బరినూనె.. 3 కప్పులు,,సన్ ఫ్లవర్ నూనె.. 1 కప్పు,,నువ్వుల నూనె.. 1 కప్పు, ఆలివ్ నూనె.. 1 కప్పు, బృంగరాజ్ పొడి.. 2 టీస్పూన్లు, ఉసిరి పొడి.. 2 టీస్పూన్లు, మందార పువ్వు పొడి.. 1 టీస్పూన్,శీకాకాయ పొడి.. 1 టీస్పూన్, కుంకుడు కాయ పొడి.. 1 టీస్పూన్, గోరింటాకులు.. 1 కప్పు, కరివేపాకులు.. గుప్పెడు

ఈ 5 ఆహారాలు తింటూ ఉంటే చాలు.. పోషకాహార లోపం మిమ్మల్ని టచ్ చేయదు..!

**తయారువిధానం..**

స్టౌ మీద ఇనుప బాణిలి ఉంచి అందులో పైన చెప్పుకున్న నూనెలను అన్నీ వేసి తక్కువ మంట మీద ఉడికించాలి. నూనె వేడి అయ్యాక అందులో పైన చెప్పుకున్న పొడులు, ఆకులు అన్నీ వేసి సన్నని మంట మీద ఉడికించాలి. ఈ మిశ్రమాన్ని సుమారు 30 నిమిషాలు సన్నని మంట మీద ఉడికించిన తరువాత స్టౌ ఆఫ్ చేయాలి. నూనె చల్లారిన తరువాత ఫిల్టర్ చేసి గాజు సీసాలో నిల్వచేసుకోవాలి. ఈ నూనెను అలాగే నేరుగా అప్లై చేయవచ్చు. లేదంటే అప్పటికప్పుడు కొద్ది నూనెను వేడి చేసి గోరువెచ్చగా జుట్టుకు పట్టించవచ్చు. ఈ నూనెను సన్నని మంట మీద ఉడికించాలి తప్ప పెద్ద మంట మీద ఉంచకూడదు. దీన్ని కనీసం ఒక నెలరోజుల పాటూ కంటిన్యూగా వాడితే మెరుగైన ఫలితాలు ఉంటాయి.



# మొబైల్ ఛార్జింగ్‌లో 80:20 నియమం అంటే ఏమిటో మీకు తెలుసా?



స్మార్ట్‌ఫోన్‌ల యుగంలో జీవితం కూడా స్మార్ట్‌గా మారిపోయింది. స్మార్ట్‌ఫోన్‌లపై ప్రజల్లో క్రేజ్ పెరుగుతోంది. అన్ని పనులు ఈ ఫోన్ ద్వారానే జరుగుతాయి. ఫోన్‌లో పెరుగుతున్న బిజీ కారణంగా, దానిని ఛార్జ్ చేయడం చాలా ముఖ్యం. ఇది ఛార్జ్ చేయకపోతే మీ స్మార్ట్ ఫోన్ కేవలం బాక్స్‌గా మిగిలిపోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో స్మార్ట్‌ఫోన్‌ను ఎలా ఛార్జ్ చేయాలో చాలామందికి తెలియదా? మీరు ఫోన్ బ్యాటరీని సరిగ్గా ఛార్జ్ చేస్తే, అది బ్యాటరీ జీవితాన్ని పెంచుతుంది. దీని కోసం మీరు ఎల్లప్పుడూ 80-20 నియమాన్ని గుర్తుంచుకోవాలి. ఫోన్ బ్యాటరీ చాలా ముఖ్యమైనది. కాలక్రమేణా బ్యాటరీ చెడిపోవడం ప్రారంభిస్తే, ఫోన్ కూడా పాడైపోతుందని అర్థం. అందువల్ల, ఫోన్ ఛార్జింగ్ కోసం కొన్ని నియమాలను అనుసరించడం చాలా ముఖ్యం. తద్వారా ఫోన్ త్వరగా పాడైపోదు.

వాస్తవానికి ఫోన్ బ్యాటరీ 0 శాతానికి చేరుకున్నప్పుడు మాత్రమే ఛార్జ్ చేయాలని చాలా భావిస్తుంటారు. కానీ అది సరైంది కాదంటున్నారు టెక్ నిపుణులు. అదే సమయంలో అది 100 శాతం చేయాలనుకుంటారు. మీరు కూడా ఇలా చేస్తే పొరపాటు చేస్తున్నట్లేనని అంటున్నారు. ఫోన్ బ్యాటరీని పూర్తిగా డిస్చార్జ్ చేయకూడదని లేదా పూర్తిగా ఛార్జ్ చేయకూడదని నిపుణులు అంటున్నారు. ఎప్పుడైనా సరే ఫోన్ ఛార్జింగ్ చేసేటప్పుడు 20:80 నిష్పత్తిని గుర్తుంచుకోవాలంటున్నారు. దీని అర్థం బ్యాటరీ 20 శాతం వద్ద ఉన్నప్పుడు దానిని ఛార్జ్ చేయాలి. అలాగే ఛార్జింగ్ 80 శాతానికి రాగానే డిస్‌ఛార్జ్ చేయాలి. దీనినే 20:80 నిష్పత్తి అంటారు. కొంతమంది నిపుణులు బ్యాటరీని 90 శాతం వరకు ఛార్జ్ చేయవచ్చని చెబుతుంటారు. మీరు ఈ నియమాన్ని పాటిస్తే మీ బ్యాటరీ లైఫ్ పెరుగుతుంది.

ఫోన్‌ను ఛార్జ్‌లో పెట్టి ఉపయోగించడం ప్రారంభించే వారు చాలా మంది ఉన్నారు. ఇది అస్సలు చేయకూడదు. ఫోన్ ప్రాసెసర్‌పై ఒత్తిడి పెంచడమే దీనికి కారణం. ఫోన్‌ను ఛార్జ్ చేస్తున్నప్పుడు, మీరు కంపెనీ నుండి అందుకున్న ఛార్జర్‌ని ఉపయోగించండి. ఇది కాకుండా, మీ ఛార్జర్ దెబ్బతిన్నట్లయితే, మీరు కంపెనీ ఛార్జర్‌ను మాత్రమే కొనుగోలు చేయాలి. కంపెనీ ఛార్జర్ కాకుండా ఇతర ఛార్జర్లను వాడినట్లయితే ఫోన్ త్వరగా పాడైపోయే అవకాశం ఉందంటున్నారు.

# పానీపూరీ తింటే క్యాన్సర్ ఖాయం..



**కర్ణాటక సర్కార్ కీలక నిర్ణయం!**

ఏం తినాలన్నా భయమేస్తోంది.. ఏది తిన్నా క్యాన్సర్ అంటున్నారు.. ఏ పదార్థం గురించి తనిఖీ చేసినా క్యాన్సర్ కారకాలు ఉన్నాయంటున్నారు. ఈ కెమికల్స్, రసాయానాల సంగతి అటు ఉంచితే హెూటల్, రెస్టారెంట్ నుంచి ఏం కొనాలన్నా చెమటలు పడుతున్నాయి. ఎందుకంటే చికెన్ బిర్యానీ ఆర్డర్ చేస్తే అందులో బొద్దింకలను కలిపి కీటకాల బిర్యానీ అందిస్తున్నారు. నల్లీ బిర్యానీ ఆర్డర్ చేస్తే బల్లి బిర్యానీ ఇస్తున్నారు. సరే ఈ బిర్యానీలన్నీ కాస్త ఖర్చుతో కూడు కున్నవి. డబ్బులు ఉంటే కొను కొవచ్చు లేదంటే



లేదు.. అయితే పేద, మధ్య తరగతి నుంచి ధనికులు వరకు ఎక్కువగా కుమ్మేసే పానీపూరీలను కూడా తినలేని దుస్థితి దాపరించడం దుర్మార్గం. సామాన్యులకు అత్యంత ఇష్టమైన పానీపూరీలోనూ క్యాన్సర్ కారకాలు ఉండడం బాధాకరం!. కర్ణాటకలోని పానీపూరీ షాప్‌లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేశారు. పానీపూరీ శాంపిల్స్‌ను పరీక్షించారు. ఈ పరీక్షల్లో షాకింగ్ విషయాలు వెలుగుచూశాయి. కర్ణాటకలో అమ్ముడవుతున్న పానీపూరీలు ఆరోగ్యానికి హానికరమైనవని ఫుడ్ సేఫ్టీ అధికారులు తేల్చారు. సేకరించిన 260 శాంపిల్స్‌లో 41 శాంపిల్స్‌లో ఆర్టిఫిషియల్ కలర్స్, క్యాన్సర్‌కు కారణమయ్యే కార్సినోజెనిక్ ఏజెంట్లను అధికారులు గుర్తించారు. ఇందులో 18 శాంపిల్స్ అయితే అసలు మనుషులు తినడానికి పనికిరావని తేలింది. పానీపూరీ సాస్, స్వీట్ చిల్లీ పౌడర్‌లో క్యాన్సర్ కారక రసాయనాలు ఉన్నట్లు అధికారుల తనిఖీల్లో తేలింది. చాలా శాంపిళ్లలో సన్ సెట్ యెల్లో , బ్రిలియంట్ బ్లూ, కార్మోసిన్ రంగులు ఉన్నట్లు గుర్తించారు. ఇక 19 శాంపిళ్లలో సింథటిక్ కలర్స్ ఉన్నాయి. దీంతో కర్ణాటక సర్కార్ సీరియస్ అయ్యింది. పానీపూరీ తయారీలో ఆర్టిఫిషియల్ కలర్స్‌తో తయారు చేసే సాస్‌లు, స్వీట్ చిల్లీ పౌడర్లను రాష్ట్రవ్యాప్తంగా నిషేధించే ఆలోచనలో అక్కడి ప్రభుత్వం ఉంది. నిజానికి కర్ణాటకలో 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఫుడ్ సేఫ్టీపై బాగా ఫోకస్ చేసింది. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న గోబీ మంచూరియన్‌ను ముందుగా బ్యాన్ చేసింది. ఆ తర్వాత కబాబ్‌లు, చికెన్, చేపలు, శాఖాహార వంటకాలతో సహా వివిధ ఆహార పదార్థాల్లో కృత్రిమ రంగులను ఉపయోగించడాన్ని నిషేధించింది. తెలంగాణ ప్రభుత్వం సైతం ఇటీవల హెూటల్స్, రెస్టారెంట్లపై వరుసగా దాడులు నిర్వహిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఫుడ్ కలర్స్ వాడేవారిపై చర్యలు తీసుకుంటుంది. పరిశుభ్రత పాటించని వారిపై సైతం కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ సర్కార్ సైతం ఇలాంటి పదార్థాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే చర్చ సాగుతోంది.

# భూమిపై ఏ జీవి కూడా మిగలదు..!



భూమిపై మనుషులు, జంతువులు సహా ఏ ప్రాణి కూడా జీవించదని, భూమి పూర్తిగా నాశనమైపోతుందని శాస్త్రవేత్తలు షాకింగ్ విషయాలు తెలిపారు.ఢిల్లీ మెయిల్ నివేదిక ప్రకారం, బ్రిస్టల్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు కంప్యూటర్ సిమ్యులేషన్ టెక్నాలజీని ఉపయోగించి ఈ పరిశోధనను చేపట్టారు. ఇందులో మరో 250 మిలియన్ సంవత్సరాల తర్వాత భూమిపై ప్రళయం సంభవించే అవకాశం ఉందని కనుగొన్నారు. శాస్త్రవేత్తల ప్రకారం, భూమి ఉష్ణోగ్రత 70 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకుంటుంది. ఇలాంటి వాతావరణంలో భూమిపై ఏ జీవి జీవించలేదు. వేడి కారణంగా అన్నీ నశిస్తాయని తెలిపారు.మనం భూమి నుండి కార్బన్‌ను బయటకు పంపే రేటు కారణంగా ఈ విపత్తు త్వరలో సంభవించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంటున్నారు. 66 మిలియన్ సంవత్సరాల క్రితం ఇలాంటిదే జరిగిందని, దాని కారణంగా డైనోసార్‌లు చనిపోయాయని తెలిపారు. ఆ సమయంలో ప్రపంచంలో కార్బన్ డయాక్సైడ్ స్థాయి బహుశా ఇప్పుడు ఉన్న దానికంటే రెండింతలు ఎక్కువగా ఉంటుందని పరిశోధనా బృందం అధిపతి అలెగ్జాండర్ ఫార్న్‌వర్త్ చెప్పారు. దీని కారణంగా, శరీరం వేడిగా ఉంటుంది. ప్రజలు చనిపోతారు. భూమి మొదట వేడెక్కుతుందని, ఆ తర్వాత పొడిగా ఉంటుందని, చివరకు నివాసస్థలం మారుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అంతే కాకుండా వేడికి తట్టుకోలేక అగ్నిపర్వతాలు పేలిపోతాయని, భూమి పై చాలా వరకు అగ్నిపర్వతాలతో కప్పబడి ఉంటుందని కూడా చెబుతున్నారు.అలా జరగటం వల్ల అది పెద్ద మొత్తంలో కార్బన్ డయాక్సైడ్‌ను విడుదల చేస్తుంది. దీంతో ప్రజలు,జంతువులు ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బంది పడి క్రమంగా భూమిపై నశిస్తాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

## పిల్లలకు పౌష్టిక ఆహారం అదించడం అంటే పెద్ద టాస్కే కదా..



పిల్లలకు పౌష్టిక ఆహారం అదించడం అంటే పెద్ద టాస్కే కదా. వీరికి మంచి ఆహారం అందించాలి. బయట తయరు చేసిన వాటిని పిల్లలకు పెట్టడం మంచిది కాదు. ఎన్నో రకాల పదార్థాలు కల్తీ అవుతున్న ఈ కాలంలో పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. మరి వీరికి పౌష్టికాహారం ఎలా అందించాలి అను కుంటున్నారా? ఇప్పుడు మంచి పోషకాలు కలిగిన ఓ ఆహారం గురించి తెలుసు కుందాం. అదే ఉగ్గు. ఉగ్గులో చాలా పోషకాలు, విటమిన్లు ఉంటాయి. దీన్ని ఆరు నెలల పిల్లలకు మాత్రమే తినిపించాలి. బయట నుంచి తీసుకొని వచ్చే సెర్లాక్ లకు బదులు పిల్లలకు ఉగ్గు అందివవ్వడే ఉత్తమం అంటారు పెద్దలు. ఎందుకంటే ఈ ఉగ్గు ద్వారా పిల్లలకు అన్ని రకాల విటమిన్లు, పోషకాలు అందించవచ్చు. దీన్ని బియ్యం, పప్పులతో తయారుచేస్తారు. మరి మీ పిల్లలకు దీన్ని పెట్టాలి అనుకుంటున్నారా? బియ్యం, కందిపప్పు, పెసరపప్పు, మినపప్పు, శనగపప్పు, బాదం, క్యాష్ నట్స్ . బియ్యం తీసుకున్న దానిలో పావు వంతు ఈ పప్పులు తీసుకోవాలి. బియ్యాన్ని నీళ్లతో శుభ్రంగా కడికి ఫ్యాన్ గాలికి ఆరబెట్టాలి. అలాగే పప్పులను కూడా కడిగి ఎండలో ఎండబెట్టాలి. ఫస్ట్ స్టవ్ ఆన్ చేసి ఒక బౌల్లో వన్ టేబుల్ స్పూన్ నెయ్యి వేసి బియ్యని దొరగా వేయించాలి. వాటిని పక్కకి పెట్టి, పప్పులు కూడా కొంచెం నెయ్యి వేసి దొరగా వేయించుకోవాలి. వేడి చల్లారిన తరువాత వీటిని వేరువేరుగా మెత్తగా పౌడర్ చేసుకోవాలి. ఈ పౌడర్ ని జల్లడ పట్టాలి. అంతే ఉగ్గు పౌడర్ రెడీ అయినట్టే. ఉగ్గు తయారు చేసే విధానం: ఒక గిన్నె లో టీ గ్లాస్ వాటర్ తీసుకొని స్టవ్ ఆన్ చేసి నీటిని బాగా మరగించాలి. మరొక గ్లాస్ లో టేబుల్ స్పూన్ ఉగ్గు పౌడర్ను కొన్ని వాటర్ లో కలిపి ఆ మరిగే నీటిలో పోసి బాగా కలపాలి. లేకపోతే ఉండలు కడుతాయి. మెత్తగా జారుడుగా అవ్వాలి. అప్పుడు ఉగ్గు తయారు అయినట్టూ. చల్లారిన తర్వాత తినిపిస్తే సరిపోతుంది. ఈ ఉగ్గు ఎప్పటికప్పుడు ఫ్రెష్ గా తయారుచేసి పిల్లలకు పెట్టాలి.

## అమరావతి నుంచి హైదరాబాద్‌కు కేవలం 3 గంటల్లోనే



తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య వేగ వంతమైన ప్రయాణానికి అడుగులు పడుతున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య కీలకమైన బీబీనగర్ – నల్లపాడు రెండో రైల్వే లైను ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యాయి. ప్రాజెక్టు తొలి దశలో భాగంగా ఈ మార్గాల మధ్య రెండో రైల్వే లైన్ నిర్మాణం, విద్యుద్దీకరణ పనులు ప్రారంభ మయ్యాయి. ప్రాజెక్టు పనులు పూర్తి అయితే ఏపీ రాజధాని అమరావతి నుంచి తెలంగాణ రాజధాని హైదరాబాద్‌కు కేవలం మూడు గంటల్లో చేరుకోవచ్చు.ఈ పనులు సకాలంలో పూర్తయ్యితే రెండు రాజధానుల మధ్య సులువుగా రాకపోకలు సాగించవచ్చని రైల్వే అధికారులు చెప్తున్నారు.

## జాముున్ లో పుష్కలమైన పోషకాలు..
# డయాబెటిక్ రోగులకు ఔషధం..!



వర్షాకాలంలో రుచికి, ఆరోగ్యానికి రెండింటికీ మేలు చేసే కొన్ని విషయాలు ఉన్నాయి. వీటిలో ఒకటి జామున్, దీనిని ఇండియన్ బ్లాక్‌బెర్రీ లేదా బ్లాక్ ప్లం అంటారు. ఈ పండును వర్షాకాలంలో తప్పనిసరిగా తినాలి. చాలా మంది దాని పుల్లని, ఆస్ట్రిజెంట్ లేదా చప్పగా ఉండే రుచిని ఇష్టపడరు. కానీ ఈ బెర్రీలు తీపిగా కూడా ఉంటాయి. ముఖ్యంగా డయాబెటిక్ పేషెంట్లు బ్లాక్బెర్రీస్ తప్పనిసరిగా తినాలి. బ్లాక్బెర్రీస్ తినడం వల్ల కలిగే ప్రయోజనాలను ఇప్పుడు తెలుసుకుందాము. జామూన్‌లో విటమిన్ ఎ, సి పుష్కలంగా ఉంటాయి. జామున్ ఇనుము, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలకు గొప్ప మూలం. కావున , బ్లాక్‌బెర్రీస్ తినడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ పెరుగుతుంది. జామున్‌లో ఫ్లేవనాయిడ్‌లు, ఆంథోసైనిన్‌లు, ఫినోలిక్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లుగా పని చేస్తాయి. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షిస్తుంది. అంతేకాదు గుండె జబ్బులు , మధుమేహం వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. జామున్‌లో జంబోలన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది పిండి పదార్థాన్ని చక్కెరగా మార్చే ప్రక్రియను నెమ్మదిస్తుంది. దీని వల్ల డయాబెటిక్ పేషెంట్లకు ఇది చాలా మేలు చేస్తుందని చెబుతారు నిపుణులు. బ్లాక్బెర్రీస్ రక్తంలో చక్కెర స్థాయిని, ఇన్సులిన్ సెన్సిటివిటీని నిర్వహించడంలో సహాయపడతాయి. ఇది కాకుండా, జీర్ణశక్తి తక్కువగా ఉన్నవారు కూడా ప్రతిరోజూ బ్లాక్బెర్రీస్ తినాలి. ఇవి ఆహారాన్ని జీర్ణం చేసే ఎంజైమ్‌లను పెంచి మలబద్ధకం వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. జామూన్ లోని ఆస్ట్రింజెంట్ రుచి చిగుళ్ళలో బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తుంది. అలాగే చిగుళ్ళ వాపును తగ్గిస్తుంది. నోటిపూత, నోటి దుర్వాసన వంటి సమస్యలలో కూడా జామున్ చాలా మేలు చేస్తుంది. వర్షాల సమయంలో చర్మం పొడిబారడం, మొటిమలు వంటి సమస్య ఉన్నవారు బెర్రీలు తినాలి. ఇది రక్తాన్ని శుద్ధి చేస్తుంది. అలాగే చర్మ బ్యాక్టీరియాను తొలగిస్తుంది.

# డయాబెటిస్ ఉందా? రైస్ తినాలా వద్దా?



డయాబెటిస్ ఉంటే అన్నానికి కాస్త దూరంగా ఉండాలి అంటారు నిపుణులు. తెలుగు ప్రజలకు అన్నం తినడం అంటేనే ఇష్టం. అలాంటిది పూర్తిగా అన్నం మానేయమంటే మానేస్తారా? మరి అన్నం విషయంలో వైద్యులు ఏమంటున్నారో తెలుసా? డయాబెటిస్ ఉన్నవారు పూర్తిగా అన్నం తినడం మానేయాల్సిన అవసరం లేదంటున్నారు. డైలీ డైట్‌లో అన్నాన్ని చేర్చుకోవచ్చని.. కానీ క్రమ పద్ధతిలో తినాలి అంటున్నారు డైటీషియన్ లు. కేవలం రోజుకు ఒకసారి 30-40 గ్రాముల బియ్యం తీసుకోవాలి అని.. దీని వల్ల బరువు కూడా కంట్రోల్ లో ఉంటుంది అంటున్నారు. ఇందులో అంటే 30-40 గ్రాముల బియ్యంలో 150 నుంచి 170 కేలరీలు ఉంటాయట. ఇలా తినడం వల్ల బరువు పెరగరని, శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది అంటున్నారు నిపుణులు. బియ్యంలో కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉంటాయి. దీనివల్ల గ్లైసెమిక్ ఇండెక్స్ పెరుగుతుంది. కాబట్టి, షుగర్ స్పైక్‌ను నియంత్రించడానికి, బియ్యంతో తగినంత ప్రోటీన్ ఫైబర్ తినాలని సూచిస్తున్నారు. అంటే కూరగాయలు, చేపలు, చికెన్, సలాడ్ వంటివి తీసుకోవడం ముఖ్యం. మధ్యాహ్నం లేదా జిమ్, వ్యాయామం చేసిన తర్వాత అన్నం తినాలి అని సూచిస్తున్నారు నిపుణులు. ఈ సమయంలో అన్నం తినడం వల్ల ఆ తర్వాత పనుల మీద తిరుగుతూ నడుస్తూ ఉంటారు కాబట్టి సమస్య ఉండదు. దీనివల్ల బరువు పెరగరు. బరువు కూడా అదుపులో ఉంటుంది.

# అగ్ర స్థానంలో కొనసాగుతున్న జియో.. కొత్తగా 2.71 మిలియన్ల చందాదారుల చేరిక

దేశంలో మొబైల్ యూజర్ల సంఖ్య పెరిగింది. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2026 సెప్టెంబర్‌లో భారతదేశంలో 6.57 మిలియన్ల కొత్త మొబైల్ చందాదారులు చేరారు. దీంతో మొత్తం మొబైల్ చందాదారుల సంఖ్య 1.3 బిలియన్లకు చేరుకుంది. ఈ నెలలో కొత్తగా చేరిన వారిలో రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్ వాటానే 5.3 మిలియన్లకు పైగా ఉంది. ఆగస్టు చివరి నాటికి 1,293.43 మిలియన్లుగా ఉన్న వైర్‌లెస్ మొబైల్ చందాదారుల సంఖ్య, సెప్టెంబర్ చివరి నాటికి 1,300 మిలియన్లకు పెరిగిందని, అంటే నెలవారీ వృద్ధి రేటు 0.51 శాతంగా నమోదైందని ఈ గణాంకాలు వెల్లడించాయి. గణాంకాల ప్రకారం, 2026 సెప్టెంబర్‌లో అత్యధికంగా రిలయన్స్ జియో 2.71 మిలియన్ల కొత్త చందాదారులను చేర్చుకోగా, భారతీ ఎయిర్‌టెల్ 2.69 మిలియన్ల మందిని చేర్చుకుంది. ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ 6.26 లక్షల మందిని, వొడాఫోన్ ఐడియా 5.50 లక్షల మందిని కొత్తగా చేర్చుకున్నాయి. అదే సమయంలో మీఛీ 6,628 మంది చందాదారులను కోల్పోయింది. మొత్తంమీద సెప్టెంబర్ నెలలో భారతదేశంలోని టెలికాం ఆపరేటర్లు దాదాపు 6.57 మిలియన్ల వైర్‌లెస్ మొబైల్ చందాదారులను అదనంగా పొందాయి. పట్టణ ప్రాంతాల్లో వైర్‌లెస్ (మొబైల్) చందాదారుల సంఖ్య ఆగస్టు చివరి నాటికి 748.84 మిలియన్ల నుంచి సెప్టెంబర్ చివరి నాటికి 753.85 మిలియన్లకు పెరిగిందని, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంఖ్య 544.58 మిలియన్ల నుంచి 546.14 మిలియన్లకు పెరిగిందని ట్రాయ్ పేర్కొంది. రికార్డు సృష్టించిన జియో ఐపీఓ.. షేర్లు వచ్చిన వారికి పండగే..! మొబైల్ కనెక్షన్లు, ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ సేవలను కలిపిన మొత్తం వైర్‌లెస్ చందాదారుల సంఖ్య ఆగస్టులోని 1,312.25 మిలియన్ల నుంచి సెప్టెంబర్‌లో 1,319.19 మిలియన్లకు పెరిగింది. అంటే, ఈ నెలలో మొత్తం 6.94 మిలియన్ల కొత్త చందాదారులు చేరారు. పట్టణ ప్రాంతాల్లో మొబైల్ చందాదారుల నెలవారీ వృద్ధి రేటు 0.67 శాతంగా ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఇది 0.29 శాతంగా నమోదైంది. భారతదేశంలో మొత్తం టెలిఫోన్ చందాదారుల సంఖ్య (వైర్‌లెస్, వైర్‌లైన్




కనెక్షన్‌లతో కలిపి) ఆగస్టులో 1,360.70 మిలియన్ల నుంచి సెప్టెంబర్‌లో 1,367.93 మిలియన్లకు పెరిగింది. కొత్తగా 7.23 మిలియన్ల మంది చందాదారులు చేరడంతో నెలవారీ వృద్ధి రేటు 0.53 శాతంగా నమోదైంది. అలాగే బ్రాడ్‌బ్యాండ్ చందాదారుల సంఖ్య ఆగస్టులో 1,101.21 మిలియన్ల నుంచి సెప్టెంబర్‌లో 1,107.68 మిలియన్లకు పెరిగి, 0.59 శాతం నెలవారీ వృద్ధిని నమోదు చేసింది. మరోవైపు సెప్టెంబర్ నెలలో 16.77 మిలియన్ల మంది చందాదారులు 'మొబైల్ నంబర్ పోర్టబిలిటీ' కోసం దరఖాస్తు చేసుకున్నారు. అంటే, వీరు తమ పాత ఫోన్ నంబర్‌ను అలాగే ఉంచుకుంటూ మొబైల్ సర్వీస్ ప్రొవైడర్‌ను మార్చుకోవాలని నిర్ణయించుకున్నారు. సెప్టెంబర్‌లో యాక్టివ్ వైర్‌లెస్ మొబైల్ చందాదారుల సంఖ్య 1,212.80 మిలియన్లుగా ఉంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# కిలో రూ.150కి చేరిన బాస్మతి బియ్యం.. బిర్యానీ రేట్లు పెంచనున్న రెస్టారెంట్లు..!

దేశంలో సన్న బియ్యం ధరలు భారీగా పెరుగుతున్నాయి. మంచి రకం సన్న బియ్యం ధర కిలో రూ.80 నుంచి రూ.90 పలుకుతున్నాయి. ఎల్ నినో వస్తుందన్న నేపథ్యంలో దిగుబడి తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో బియ్యం ధరలకు రెక్కలు వచ్చాయి. వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అయితే సన్న బియ్యమే రూ.90 పలుకుతుంటే.. బిర్యానీకి వాడే బాస్మతి బియ్యం ధరలు కూడా భారీగానే పలుకుతున్నాయి. ప్రస్తుతం మార్కెట్ బాస్మతి బియ్యం ధ రూ.130 నుంచి రూ.150 పలుకుతున్నాయి. దీంతో బాస్మతి వడ్ల ధర కూడా భారీగానే పెరిగింది. బాస్మతి ఎక్కువగా పండించే రాష్ట్రాలలో బాసుమతి క్వింటాల్ ధర 5 వేల రూపాయలు దాటింది. ఏడాది క్రితం 4 రూపాయలు ఉన్న ధర ఒక్కసారిగా పెరిగినట్లు వ్యాపారులు పేర్కొంటున్నారు. బాస్మతి వరి వెరైటీలు అయిన 1509, 1121 ధరలు హర్యానాలోని కర్నాల్, పంజాబ్ లోని ఖన్నా మార్కెట్లలో క్వింటా ధర 4 వేల 500 నుంచి 5 వేల 200 రూపాయలు పలుకుతోంది. గత ఏడాదితో పోల్చితే కనీసం వెయ్యి రూపాయలు పెరిగినట్లు వివరిస్తున్నారు. మన దేశంలో 75 శాతం రకాలే వాడుతున్నట్లు చెబుతున్నారు. కాగా బాస్మతి బియ్యానికి దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా భారీగా డిమాండ్ ఉంది. గల్ఫ్ దేశాలలో డిమాండ్ కారణంగానే ఎక్కువ ధరలు పెరిగినట్లు వ్యాపారులు వివరిస్తున్నారు. కిలో బియ్యం రూ.95.. ఇక సన్న బియ్యం దొరకడం కష్టమే..! ముఖ్యంగా సౌదీ అరేబియా, యూఏఈలో ఎక్కువ డిమాండ్ ఉన్నట్లు పేర్కొంటున్నారు. గల్ఫ్ లో యుద్ధం కారణంగా ఈ దేశాలు ఎక్కువ శాతం నిలువలను పెంచుకునేందుకు భారీ మొత్తంలో దిగుమతి చేసుకుంటున్నాయని ఆలిండియా రైస్ ఎక్స్పోర్ట్స్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ రంజిత్ సింగ్ జాసన్ చెప్పారు. 2026 ఆర్థిక సంవత్సరంలో భారత్ 6 మిలియన్ల 52 వేల టన్నుల బాస్మతి రైస్ ను ఎగమతి చేసింది. దీని విలువ దాదాపు 54 వేల కోట్ల రూపాయలుగా ఉన్నట్లు అంచనా. బియ్యం ధరలు పెరగడం వల్ల రెస్టారెంట్లలో బిర్యానీ ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. బాస్మతి బియ్యం ధరలు పెరగడం, ఉల్లి ధరలు పెరగడం, అల్లం, వెల్లుల్లి ధరలు పెరగడంతో హోటల్ యాజమాన్యాలు కూడా ధరలు పెంచక తప్పడం లేదంటున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా



వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# నవంబర్ 1 నుంచి కొత్త నిబంధనలు.. రీఫండ్స్, రిటర్న్ ఫైలింగ్, లో కీలక మార్పులు..

దేశంలో వస్తువులు, సేవల పన్ను (జీఎస్టీ) నిబంధనలను సులభతరం చేయడం, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ సయోధ్యను మెరుగుపరచడం, పన్ను రీఫండ్‌ల ప్రక్రియను వేగవంతం చేయడమే లక్ష్యంగా జీఎస్టీ కౌన్సిల్ పలు విప్లవాత్మక నిబంధనల పాటింపు సంస్కరణలను సిఫార్సు చేసింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ సభ్యుడు సంజయ్ మంగళ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ సంస్కరణలు రెండు దశల్లో అమలు కానున్నాయి. శాసన సవరణలు అవసరం లేని చర్యలు నవంబర్ 1, 2026 నుండి అమల్లోకి రానుండగా, కీలక చట్టపరమైన మార్పులను ఏప్రిల్ 1, 2027 నాటికి అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గత అక్టోబర్ 8న జరిగిన 57వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ ప్రతిపాదనలకు ఆమోదం లభించిం కుప్పకూలుతున్న బంగారం ధరలు.. తులానికి రూ.38,600 తగ్గిన పసిడి.. ! పన్ను చెల్లింపుదారులు, వ్యాపారాలు తెలుసుకోవాల్సిన ప్రధాన నిర్ణయాలివే: 1. జీఎస్టీ రిటర్న్ ఫారాల సవరణ దాదాపు 80 శాతం జీఎస్టీ నోటీసులు రిటర్న్‌లలోని డేటా వ్యత్యాసాల వల్లనే వస్తున్నాయని సీబీఐసీ తెలిపింది. దీనిని నివారించేందుకు మరియు ఫారాలను సవరించనున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం నవంబర్ 1 నుండి నవంబర్ 30 వరకు ఇవి ఎ పోర్టల్‌లో అందుబాటులో ఉంటాయి. సవరించిన ఈ కొత్త ఫారాలు ఏప్రిల్ 1, 2027 నుండి అమలులోకి వస్తాయి. 2. చిన్న వ్యాపారులకు పథకం ఆలస్య రుసుము మాఫీ రైతులకు గుడ్ న్యూస్.. ఆ తేదీనే అన్నదాతల ఖాతాల్లోకి రూ.6 వేలు జమ..! ఏడాదికి ?5 కోట్ల వరకు టర్నోవర్ ఉండి, నమోదిత




వినియోగదారులకు కాకుండా కేవలం అన్‌రిజిస్టర్డ్ వినియోగదారులకు (2) మాత్రమే వ్యాపారం చేసే చిన్న పన్ను చెల్లింపుదారుల కోసం 'ఆప్షనల్ యాన్యువల్ రిటర్న్ క్వార్టర్లీ పేమెంట్' పథకాన్ని ఆమోదించారు. వీరు ఏటా ఒకసారి రిటర్న్ దాఖలు చేసి, పన్నును త్రైమాసిక ప్రాతిపదికన చెల్లించవచ్చు. అలాగే రూ. 5 కోట్ల లోపు టర్నోవర్ ఉన్న పన్ను చెల్లింపుదారులు గడువు ముగిసే నెల చివరి నాటికి ఆలస్యంగా రిటర్న్ ఫైల్ చేస్తే ఆలస్య రుసుములను మాఫీ చేయాలని కౌన్సిల్ సిఫార్సు చేసింది. 3. రీఫండ్లు ఐటీసీ ఉపశమనం: నవంబర్ 1, 2026 లేదా ఆ తర్వాత దాఖలయ్యే అర్హత కలిగిన భవిష్యత్ జీఎస్టీ రీఫండ్‌ల ఆటోమేటెడ్ మంజూరు ప్రారంభమవుతుంది. రీఫండ్ రసీదులు లేదా లోప మెమోలను జారీ చేసే గడువును 15 రోజుల నుండి 10 రోజులకు తగ్గించారు. జీరో-రేటెడ్ సరఫరాలు మరియు ఇన్వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్ కింద క్లెయిమ్‌లకు ఆటోమేటెడ్ రిస్క్-ఆధారిత విధానం ద్వారా 90 శాతం తాత్కాలిక రీఫండ్ లభిస్తుంది.బెంగళూరు వాసులకు గుడ్ న్యూస్.. నవంబర్ 1న వందే భారత్ స్లీపర్ ట్రైన్ ప్రారంభం..! 4. ఇ-కామర్స్ విక్రేతలకు రిజిస్ట్రేషన్ల సడలింపు: ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా విక్రయాలు జరిపే చిన్న వ్యాపారులు తమకు భౌతిక కార్యాలయం లేని ఇతర రాష్ట్రాల్లో ప్లాట్‌ఫారమ్ గిడ్డంగులను తమ ప్రధాన వ్యాపార స్థలంగా ప్రకటించుకోవచ్చు. అయితే ఈ వెసులుబాటులో నమోదిత కొనుగోలుదారులకు అందించే ఐటీసీపై నెలకు రూ. 2.5 లక్షల పరిమితి ఉంటుంది. 5. జీఎస్టీ అరెస్టు నిబంధనలు ప్రాసిక్యూషన్ పరిమితి పెంపు: ఏప్రిల్ 1, 2027 నుండి జీఎస్టీ అరెస్టు అధికారాలలో కొన్ని సవరణలు చేయనున్నారు. ప్రాసిక్యూషన్ పరిమితిని ప్రస్తుత రూ. 1 కోటి నుండి రూ. 5 కోట్లకు పెంచనున్నారు. అలాగే షో-కాజ్ నోటీసులు జారీ చేయడానికి కనీసం రూ. 10,000 థ్రెషోల్డ్ లిమిట్ విధించాలని కౌన్సిల్ నిర్ణయించింది. విస్తృత స్థాయి రేట్ల హేతుబద్ధీకరణ (ఖుఇ =ఛ్వ =ఛ్ఱశీఖుశ్రీఱంఫ్ఱశీఅ) కంటే నియమపాలనను మరింత సరళతరం చేయడంపైనే 57వ జీఎస్టీ కౌన్సిల్ ప్రధానంగా దృష్టి సారించింది. నోటిఫికేషన్లు వెలువడిన తర్వాత వ్యాపారాలు ఈ మార్పులను అమలు చేయాల్సి ఉంటుంది.

# ఆ ప్రకటనతో దూసుకెళ్లిన రక్షణ రంగ స్టాక్స్..!

రక్షణ సేకరణ మండలి (డీఏసీ) దాదాపు రూ.2.12 లక్షల కోట్ల విలువైన డిఫెన్స్ పరికరాల సేకరణ ప్రతిపాదనలకు ఆమోదం తెలపడంతో మంగళవారం నాడు రక్షణ రంగ స్టాక్‌లు 9% వరకు పుంజుకున్నాయి. రూ.2.12 లక్షల కోట్ల విలువైన ఆర్డర్స్ లో 82 శాతం భారత పరిశ్రమకే కేటాయించబడటంతో, ఈ అనుమతులు దేశీయ రక్షణ తయారీ రంగానికి ప్రభుత్వం అందిస్తున్న నిరంతర ప్రోత్సాహాన్ని కూడా స్పష్టం చేశాయి. దీంతో అపోలో మైక్రో సిస్టమ్స్ 8.7% పెరిగింది. డేటా ప్యాటర్న్స్ 8.1%, పారస్ డిఫెన్స్ 7.3%, ఆస్ట్రా మైక్రో సిస్టమ్స్ 5.9% పెరిగాయి. ఎమ్ టార్ టెక్నాలజీస్ తన 5శాతం అప్పర్ సర్క్యూట్ ను తాకింది. మిధాని, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ (హెచ్ఏఎల్), భారత్ ఎలక్ట్రానిక్స్ (బీఈఎల్), బీఈఎంఎల్ మరియు మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ 3-4% మేర పెరిగాయి.గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 45 సాతం ఆదాయ వృద్ధి ఉన్నప్పటికీ, 27 రెండవ త్రైమాసికంలో రూ.20.6 కోట్ల నికర నష్టాన్ని (52.2 కోట్లు) నివేదించిన తర్వాత, ఏక్వస్ 19% క్షీణించి మినహాయింపుగా నిలిచింది. మొబిలిటీ, నిఘా, వాయు రక్షణ, కచ్చితమైన దాడులు, డ్రోన్ వ్యతిరేక యుద్ధం వంటి విస్తృత శ్రేణి సైనిక పరికరాలకు డిఫెన్స్ అక్విజిషన్ కమిషన్ ఆమోదం తెలిపింది. భారత సైన్యం కోసం హై మొబిలిటీ వెహికల్స్, సెల్ఫ్-ప్రొపెల్డ్ ట్రాక్డ్ గన్ సిస్టమ్స్, గన్ షాట్ రెస్పాన్స్ సిస్టమ్స్, లైట్ మల్టీ రోల్ హెలికాప్టర్లు వెరీ షార్ట్-రేంజ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ , ప్లాట్‌ఫామ్-బేస్డ్ కౌంటర్ అన్‌మ్యాన్డ్ ఏరియల్ సిస్టమ్స్ ఉన్నాయి. ఈ జాబితాలో సుదూర మానవరహిత వైమానిక వ్యవస్థలు, నిఘా ఖూఎలు, ఇంటిగ్రేటెడ్ సర్వైలెన్స్ అండ్ స్ట్రైక్ సిస్టమ్, లాంగ్ రేంజ్ కమికాజీ డ్రోన్ సిస్టమ్స్ కూడా ఉన్నాయి.బంగారం ధర రూ. 2 లక్షలకు.. సిల్వర్ రూ. 4 లక్షలకు వెళ్లడం ఖాయం.. బులియన్ నిపుణులు తాజా అంచనాలివిగో.. భారత వైమానిక దళం హెలికాప్టర్లు, వాయు రక్షణ వ్యవస్థలు, ఆయుధాలు, మొబైల్ ఎక్స్-బ్యాండ్ డాప్లర్ వాతావరణ రాడార్ వ్యవస్థల కోసం అనుమతులు పొందింది. ప్రత్యేక యుటిలిటీ హెలికాప్టర్లు వాయు రవాణా అవసరాలను తీర్చడానికి ఉపయోగపడనున్నాయి. కాగా వాతావరణ రాడార్లు ముందు వరుస ప్రాంతాలలో అధిక రిజల్యూషన్‌తో కూడిన స్థానిక నిఘాకు మద్దతు ఇస్తాయి. భారత నౌకాదళం కోసం నౌకా విధ్వంసక క్షిపణుల నుంచి రక్షణను బలోపేతం చేస్తాయని భావిస్తున్న యాక్టివ్ ఆఫ్‌బోర్డ్ డెకాయ్ సిస్టమ్స్ తో పాటు, స్వదేశీంగా రూపొందించి, నిర్మించనున్న ఇతర నౌకాదళ ప్లాట్‌ఫారమ్‌లకు కూడా ఈ ఆమోదాలు లభించాయి. యాంటిక్ స్టాక్ బ్రోకింగ్ ఈ రంగంపై సానుకూల దృక్పథాన్ని కొనసాగిస్తూ ఈ తాజా అనుమతులు ప్రభుత్వ, ప్రైవేట్ రంగ రక్షణ సంస్థల మధ్యకాలిక సేకరణల మార్గాన్ని బలోపేతం చేశాయని పేర్కొంది. ఇది హెచ్ఏఎల్ బీఈఎల్ లకు కలిసివచ్చే అవకాశం



ఉన్నట్లు పేర్కొంది. యాంటిక్, హెచ్ఏఎల్, బీఈఎల్, సోలార్ ఇండస్ట్రీస్, ఆస్ట్రా మైక్రోవేవ్ మరియు కృష్ణ డిఫెన్స్ అండ్ అలైడ్ ఇండస్ట్రీస్‌పై 'కొనుగోలు' రేటింగ్‌లను ఇచ్చింది. అయితే, ఏఓఎన్ ఆమోదాలను కాంట్రాక్టులుగా వేగంగా మార్చడం, భారీ ప్రొక్యూర్‌మెంట్ పైప్‌లైన్‌ను అమలు చేయగల ఆర్డర్లుగా మార్చడంపైనే స్థిరమైన ఆదాయ వృద్ధి ఆధారపడి ఉంటుందని బ్రోకరేజ్ హెచ్చరించింది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# టీ20 క్రికెట్‌లో భారత పేసర్ వరల్డ్ రికార్డు.. సరికొత్త చరిత్ర సృష్టించిన అర్ష్‌దీప్ సింగ్




టీమిండియా యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అరుదైన ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఒకే క్యాలెండర్ ఏడాదిలో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా ఐర్లాండ్‌కు చెందిన జాషువా లిటిల్ రికార్డును సమం చేశాడు. నిన్న వెల్లింగ్‌టన్‌లోని హెన్రీ స్టేడియంలో న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు.ఈ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్ ఒక వికెట్ పడగొట్టాడు. దీంతో 2026 క్యాలెండర్ ఏడాదిలో అతను తీసిన మొత్తం వికెట్ల సంఖ్య 39కి చేరింది. 2022లో ఐర్లాండ్ పేసర్ జాషువా లిటిల్ కూడా ఒకే ఏడాదిలో 39 వికెట్లు పడగొట్టి రికార్డు సృష్టించాడు. ఇప్పుడు అర్ష్‌దీప్ ఆ రికార్డును సమం చేసి, పూర్తిస్థాయి సభ్యత్వం ఉన్న దేశాల బౌలర్లలో అగ్రస్థానంలో నిలిచాడు. 2022లో అంతర్జాతీయ అరంగేట్రం చేసినప్పటి నుంచి అర్ష్‌దీప్ సింగ్ భారత బౌలింగ్ దళంలో కీలక సభ్యుడిగా కొనసాగుతున్నాడు. ఇప్పటివరకు 102 టీ20 మ్యాచ్‌లు ఆడి 149 వికెట్లు పడగొట్టాడు. మరో వికెట్ తీస్తే 150 వికెట్ల మైలురాయిని అందుకుంటాడు. టీ20 ఫార్మాట్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కూడా అర్ష్‌దీప్ కొనసాగుతున్నాడు. ప్రస్తుతం న్యూజిలాండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో మూడు మ్యాచ్‌లలో కలిపి 4 వికెట్లు తీశాడు.

## '170 కష్టమన్నాడు'.. భారత్ ఊచకోత.. చోప్రాపై ట్రోల్స్ వర్షం

**భారత్-కివీస్ మ్యాచ్‌పై బెడిసికొట్టిన ఆకాశ్ చోప్రా జోస్యం**

**170 పరుగులే కష్టమంటూ ట్వీట్**

**199 పరుగుల లక్ష్యాన్ని ఊదేసిన భారత్**

**సోషల్ మీడియాలో చోప్రాపై విపరీతంగా ట్రోలింగ్**



భారత మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటేటర్ ఆకాశ్ చోప్రా సోషల్ మీడియాలో తీవ్రమైన ట్రోలింగ్‌కు గురయ్యాడు. న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో అతడు చెప్పిన జోస్యం బెడిసికొట్టడమే ఇందుకు కారణం. ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించగా, చోప్రా అంచనా మాత్రం దారుణంగా విఫలమైంది.మంగళవారం వెల్లింగ్‌టన్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 3 వికెట్లకు 198 పరుగుల భారీ స్కోరు సాధించింది. లక్ష్యఛేదనపై ఆకాశ్ చోప్రా 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. "ఈ రోజు 170కి పైగా పరుగుల ఛేదన చాలా కష్టంగా కనిపిస్తోంది" అని పోస్ట్ చేశాడు. అయితే, భారత జట్టు కేవలం 13.2 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి 199 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి సంచలనం సృష్టించింది. అభిషేక్ శర్మ (38 బంతుల్లో 113), వైభవ్ సూర్యవంశీ (19 బంతుల్లో 45) మెరుపు ఇన్నింగ్స్‌లతో భారత్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 3-0 తేడాతో కైవసం చేసుకుంది.భారత ఓపెనర్లు కివీస్ బౌలింగ్‌ను ఊచకోత కోయడంతో, నెటిజన్లు చోప్రాపై విమర్శల వర్షం కురిపించారు. ఆయన అంచనాను ఎగతాళి చేస్తూ పెద్ద ఎత్తున మీమ్స్, కామెంట్లతో ట్రోల్ చేశారు.ఈ ట్రోలింగ్‌పై ఆకాశ్ చోప్రా ఒక వీడియోలో స్పందించాడు. "ప్రజలు ట్విట్టర్‌కు దూరంగా ఉండాలని నేను భావిస్తున్నాను. ఎందుకంటే అది మనందరిలో ఉన్న చెత్తను బయటకు తెస్తుంది" అని వ్యాఖ్యానించాడు. తాను 10 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించడం కష్టమనే ఉద్దేశంతో ఆ ట్వీట్ చేశానని, పిచ్‌పై బంతి కదులుతుండటంతో అలా అనిపించిందని వివరణ ఇచ్చాడు. అయితే, భారత బ్యాటర్లు పరిస్థితులను తేలికగా మార్చేసి అద్భుతంగా ఆడారని ప్రశంసించాడు.

## వాళ్ల బ్యాటింగ్ చూసి కళ్లు చెదిరాయి: భారత ఓపెనర్లపై శ్రేయస్ ప్రశంసలు

**కివీస్‌తో మూడో టీ20లో అభిషేక్ శర్మ విధ్వంసం**

**38 బంతుల్లో 113 పరుగులు చేసిన ఓపెనర్**

**15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీతో కలిసి రికార్డు భాగస్వామ్యం**

**టీ20 సిరీస్‌ను 3-0తో కైవసం చేసుకున్న భారత్**

**పవర్‌ప్లేలో 118 పరుగులు చేసి సరికొత్త చరిత్ర సృష్టించిన టీమిండియా**



న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20లో భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ ప్రదర్శన 'మైండ్‌బ్లోయింగ్' అని కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ప్రశంసించాడు. వాళ్లిద్దరూ ఆడిన షాట్లు కళ్లకు పండుగ చేశాయని, తాను, సంజూ బ్యాటింగ్‌కు వెళ్లినప్పుడు బంతి సీమ్ అవుతుంటే.. వీళ్లు ఇంత సులభంగా ఎలా ఆడగలిగారని ఆశ్చర్యపోయానని అయ్యర్ వ్యాఖ్యానించాడు. అంతర్జాతీయ స్థాయిలో ఐదు ఓవర్లలోనే 100 పరుగులు చేయడం తాను ఎప్పుడూ చూడలేదని, ఇది అద్భుతమని కొనియాడాడు.వెల్లింగ్‌టన్‌లో మంగళవారం జరిగిన ఈ మ్యాచ్‌లో 199 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ కేవలం 13.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ కేవలం 38 బంతుల్లో 9 ఫోర్లు, 11 సిక్సర్లతో 113 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. అతడికి తోడుగా 15 ఏళ్ల యువ కెరటం వైభవ్ సూర్యవంశీ 19 బంతుల్లో 45 పరుగులు చేశాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు కేవలం 7.1 ఓవర్లలో 133 పరుగులు జోడించారు. పవర్‌ప్లేలో భారత్ వికెట్ నష్టపోకుండా 118 పరుగులు చేసి టీ20 చరిత్రలో సరికొత్త రికార్డు నెలకొల్పింది.అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్, డారిల్ మిచెల్ (52 బంతుల్లో 89 నాటౌట్), ఫిన్ అలెన్ (40) రాణించడంతో 3 వికెట్ల నష్టానికి 198 పరుగులు చేసింది. ఈ విజయంతో భారత్ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే 3-0తో కైవసం చేసుకుంది. అద్భుత శతకం చేసిన అభిషేక్ శర్మకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. నాలుగో టీ20 శుక్రవారం ఆక్లాండ్‌లో జరగనుంది.



# రవిబాబు హారర్ సినిమాలో కంగనా రనౌత్

వైవిధ్యమైన కథలు, విభిన్నమైన చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే దర్శకుడు రవిబాబు మరో ఆసక్తికరమైన ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇటీవల క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ 'రేజర్'తో ప్రేక్షకులను పలకరించిన ఆయన.. ఇప్పుడు హారర్ కథాంశంతో సినిమా తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ సినిమాలో బాలీవుడ్ నటి కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటించబోతున్నారనే వార్తలు సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ముందస్తు పనులు పూర్తయ్యాయని, చిత్రీకరణ కూడా రహస్యంగా జరుగుతోందని కొన్ని కథనాలు పేర్కొంటున్నాయి. అయితే ఈ వార్తలపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. కంగనా నిజంగానే ఈ సినిమాలో నటిస్తున్నారా? ఒకవేళ నటిస్తే ఆమె పాత్ర ఎలా ఉండబోతోంది? అనే విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది.కంగనా రనౌత్ వంటి బాలీవుడ్ స్టార్.. రవిబాబు దర్శకత్వంలో హారర్ సినిమాలో నటించబోతున్నారనే ప్రచారం నిజమైతే ఈ ప్రాజెక్టుపై అంచనాలు పెరిగే అవకాశం ఉంది. కంగనా రనౌత్ గతంలో ప్రభాస్ కథానాయకుడిగా నటించిన 'ఏక్ నిరంజన్' సినిమాలో హీరోయిన్‌గా కనిపించారు. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ద్వారా ఆమె తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. అదే ఆమె నటించిన ఏకైక తెలుగు చిత్రంగా ఇప్పటివరకు గుర్తింపు పొందింది. ఇప్పుడు రవిబాబు దర్శకత్వంలో హారర్ సినిమా చేస్తున్నారనే ప్రచారం నిజమైతే.. దాదాపు 17 ఏళ్ల తర్వాత ఆమె మరోసారి తెలుగు సినిమాలో కనిపించే అవకాశం ఉంటుంది. దీంతో ఈ వార్తపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.మరోవైపు కంగనా రనౌత్ ప్రస్తుతం పలు చిత్రాలతో బిజీగా ఉన్నారు. 'క్వీన్ 2', 'సర్కిల్', 'తను వెడ్స్ మను 3' వంటి ప్రాజెక్టులకు సంబంధించి వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆమె తెలుగు సినిమా చేయబోతున్నారనే ప్రచారం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది.అయితే రవిబాబు దర్శకత్వంలో తెరకెక్కనున్నట్లు చెబుతున్న హారర్ సినిమాలో కంగనా నటిస్తున్నారా? చిత్రీకరణ నిజంగానే ప్రారంభమైందా? అనే అంశాలపై ఆమె బృందం లేదా చిత్రబృందం నుంచి అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. అప్పటివరకు ఈ క్రేజీ కాంబినేషన్‌పై వస్తున్న వార్తలను ప్రచారంగానే పరిగణించాలి.

# ప్రభాస్ 'ఫౌజీ'కి చిక్కులు.. నేతాజీ చరిత్రను వక్రీకరించారంటూ దర్శకుడిపై విమర్శలు!



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం 'ఫౌజీ' చుట్టూ వివాదం మొదలైనట్లు వార్తలు వస్తున్నాయి. స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చరిత్రకు సంబంధించిన అంశాలను సినిమాలో వక్రీకరించారనే ఆరోపణలు తెరపైకి వచ్చాయి. ఈ విషయంపై నేతాజీ మనవడు, ఆయన కుటుంబానికి చెందిన చంద్రకుమార్ బోస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. చరిత్రను తప్పుగా చూపించినందుకు చిత్ర దర్శకుడు భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితానికి సంబంధించిన అంశాలను చిత్రాల్లో చూపించే విషయంలో దర్శకులు జాగ్రత్తగా వ్యవహరించాలని చంద్రకుమార్ బోస్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా నేతాజీ, జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్‌తో సమావేశమైన సందర్భాన్ని సినిమాలో తప్పుగా చిత్రీకరించారనే ఆరోపణలు ఆయన చేశారు. స్వాతంత్ర్య పోరాటం, దానికి నాయకత్వం వహించిన ప్రముఖుల గురించి సినిమాలు తీయడానికి చిత్రనిర్మాతలకు స్వేచ్ఛ ఉంది కాని, సృజనాత్మక స్వేచ్ఛ పేరుతో చారిత్రక వాస్తవాలను వక్రీకరించడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. జాతీయ నాయకుల గురించి సినిమాలు తీసేటప్పుడు వాస్తవాలకు ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రకుమార్ బోస్ వ్యాఖ్యానించారు. చారిత్రక అంశాలను తప్పుగా చూపిస్తూ కల్పిత కథనాలను జోడించడం నేరంతో సమానమని ఆయన అభిప్రాయపడ్డారు. నేతాజీ హిట్లర్‌తో జరిపిన భేటీకి సంబంధించిన అంశాలను వక్రీకరించడం ద్వారా స్వాతంత్ర్య సమరయోధుడి స్థాయిని తగ్గించినట్లుగా సినిమా ఉందని ఆయన ఆరోపించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో 'ఫౌజీ' దర్శకుడు భారత ప్రజలకు, దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని గౌరవించే వారందరికీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. ప్రభాస్ నటిస్తున్న 'ఫౌజీ'పై వచ్చిన ఈ ఆరోపణలు ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అయితే చంద్రకుమార్ బోస్ చేసిన ఆరోపణలకు సంబంధించి చిత్రబృందం అధికారికంగా స్పందిస్తుందా, సినిమాలో నేతాజీకి సంబంధించిన సన్నివేశాలను ఏ విధంగా చిత్రీకరించారు? అనే విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం ఈ వివాదానికి సంబంధించి ఆరోపణలు మాత్రమే వెలుగులోకి వచ్చాయి. చిత్రబృందం వివరణ లేదా సినిమాలోని సంబంధిత సన్నివేశాలపై పూర్తి సమాచారం అందుబాటులోకి వచ్చిన తర్వాతే ఈ అంశంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# వరుస పాన్ ఇండియా సినిమాలతో గోపీచంద్ కమ్‌బ్యాక్..




టాలీవుడ్ మ్యాచో స్టార్ గోపీచంద్ వరుస పరాజయాల నుంచి బయటపడి సాలిడ్ కమ్‌బ్యాక్ ఇవ్వాలని పట్టుదలతో ఉన్నారు. గతంలో తనకు విజయాలు అందించిన తరహా కథలకే పరిమితం కాకుండా, కొత్త కథలు, విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆయన చేతిలో రెండు ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ సినిమాలతోనైనా బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటాలని గోపీచంద్ ప్రయత్నిస్తున్నారు. గోపీచంద్ నటిస్తున్న చిత్రాల్లో 'భరతవర్ష' ఒకటి. సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయినట్లు సమాచారం. ప్రస్తుతం చిత్ర బృందం పోస్ట్ ప్రొడక్షన్ పనులపై దృష్టి సారించింది. ఇటీవల విడుదల చేసిన 'అమ్మ కదిలి వచ్చే' పాటతో సినిమా సంగీత ప్రచారాన్ని కూడా ప్రారంభించారు. విభిన్నమైన కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమాపై గోపీచంద్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. గత చిత్రాలకు భిన్నంగా ఈ సినిమా ఆయన కెరీర్‌కు ఎలాంటి మలుపు తీసుకొస్తుందోనని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు గోపీచంద్ 'సింగా' అనే పాన్ ఇండియా చిత్రంలోనూ నటిస్తున్నారు. ఈ సినిమాతో స్టంట్ కొరియోగ్రాఫర్ వెంకట్ మాస్టర్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. 70 ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ఇప్పటికే సగానికిపైగా పూర్తయినట్లు తెలుస్తోంది.ఈ సినిమాకు సామ్ సీఎస్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా విడుదలైన పోస్టర్ గోపీచంద్ పాత్రపై ఆసక్తిని పెంచింది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ఆయన కెరీర్‌లో మరో కీలక ప్రాజెక్టుగా నిలవనుంది. ప్రస్తుతం 'భరతవర్ష', 'సింగా' చిత్రాలతో బిజీగా ఉన్న గోపీచంద్.. విడుదల తేదీల విషయంలో మాత్రం తొందరపడటం లేదని తెలుస్తోంది. ఒక సినిమా షూటింగ్ పూర్తవగా, మరో సినిమా సగానికిపైగా చిత్రీకరణ పూర్తి చేసుకుంది. అయినప్పటికీ ఇప్పటివరకు ఈ రెండు సినిమాల విడుదల తేదీలను ప్రకటించలేదు. చిత్రీకరణ, నిర్మాణానంతర పనులు, ఇతర ఏర్పాట్లు పూర్తిగా సిద్ధమైన తర్వాతే విడుదల తేదీని ప్రకటించాలని చిత్ర బృందాలు భావిస్తున్నట్లు సమాచారం. ముందుగానే తేదీ ప్రకటించి, చివరి నిమిషంలో వాయిదా వేయాల్సిన పరిస్థితి రాకుండా జాగ్రత్త పడుతున్నట్లు తెలుస్తోంది. గోపీచంద్ గత కొంతకాలంగా ఆశించిన విజయాలను అందుకోలేకపోతున్నారు. దీంతో ఈసారి కథల ఎంపికలో కొత్తదనానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు కనిపిస్తోంది.

# జైలర్ 2 బాక్సాఫీస్ సునామీ..

సూపర్‌స్టార్ రజనీకాంత్ మరోసారి బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతున్నారని ట్రేడ్ వర్గాల గణాంకాలు చెబుతున్నాయి. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జైలర్ 2' భారీ వసూళ్లతో దూసుకెళ్తోంది. విడుదలైన మొదటి వారంలోనే మంచి వసూళ్లు సాధించిన ఈ చిత్రం.. రెండో వారాంతంలోనూ అదే జోరును కొనసాగించినట్లు సమాచారం. ట్రేడ్ అంచనాల ప్రకారం, కేవలం 11 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.700 కోట్ల గ్రాస్ వసూళ్ల మార్కును దాటింది. దీంతో రజనీకాంత్ అభిమానుల్లో ఈ సినిమాపై ఉత్సాహం మరింత పెరిగింది. సాధారణంగా భారీ అంచనాలతో విడుదలైన సినిమాలకు తొలి వారాంతంలో మంచి వసూళ్లు వచ్చినప్పటికీ, ఆ తర్వాత కలెక్షన్లు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుంది. అయితే 'జైలర్ 2' విషయంలో రెండో వారాంతంలోనూ వసూళ్ల జోరు కొనసాగినట్లు ట్రేడ్ నివేదికలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా రెండో ఆదివారం సినిమా కలెక్షన్లు పెరిగినట్లు సమాచారం. ఆ ఒక్క రోజే దేశవ్యాప్తంగా సుమారు రూ.25.70 కోట్ల నికర వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ గణాంకాలు పేర్కొంటున్నాయి. రెండో వారాంతంలోని మూడు రోజుల్లో కలిపి దాదాపు రూ.64.35 కోట్ల నెట్ వసూళ్లు వచ్చినట్లు అంచనా. ట్రేడ్ వర్గాల గణాంకాల ప్రకారం, 'జైలర్ 2' ప్రపంచవ్యాప్త గ్రాస్ వసూళ్లు రూ.710.35 కోట్లకు చేరినట్లు సమాచారం. ఇందులో దేశీయ మార్కెట్ నుంచి సుమారు రూ.466.85 కోట్లు, విదేశీ మార్కెట్ల నుంచి దాదాపు రూ.243.50 కోట్ల గ్రాస్ వచ్చినట్లు అంచనాలు చెబుతున్నాయి. ఇక దేశవ్యాప్తంగా నికర వసూళ్లు సుమారు రూ.398.70 కోట్లకు చేరినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఇదే జోరు కొనసాగితే త్వరలోనే రూ.400 కోట్ల నెట్ మార్కును కూడా అందుకునే అవకాశం ఉంది. అయితే ఇవి ట్రేడ్ అంచనాల ఆధారంగా వచ్చిన గణాంకాలు కావడంతో, అధికారిక వసూళ్ల వివరాలతో పోల్చి చూడాల్సి ఉంటుంది.




PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THIRUMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040